డైరీ చైర్మన్ గా ఎన్నికైన గుత్తా అమిత్ రెడ్డికి శుభాకాంక్షలు..

➢ మిగతా 3వ పేజిలో..


# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక


జలమయమైన పాఠశాల ప్రాంగణం


-ఊడుతున్న పెచ్చులు బలహీనమైన కప్పులు

➢ మిగతా 3వ పేజిలో..


సూర్యాపేట | శనివారం | 24-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 181 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు

# మేం సిద్ధం



- తెలంగాణలో జాతీయ క్రీడకు అవకాశం
- గతంలో నిర్వహించిన అనుభవం ఉంది
- కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయతో సీఎం రేవంత్

న్యూఢిల్లీ,ఆగస్ట్23(( నిజం చెపుతాం న్యూస్ )

ఒలింపిక్స్, ఆసియన్, కామన్‌వెల్త్ గేమ్స్ వంటి జాతీయ, అంతర్జాతీయ క్రీడలు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర క్రీడల శాఖ మంత్రి మనసుఖ్ మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు హైదరాబాద్ ను వేదిక చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్రమంత్రి మనుసుఖ్ మాండవీయాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి సీఎం భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు తెలంగాణలో ఉన్నాయని కేంద్ర మంత్రి మాండవీయకు తెలిపారు. హైదరాబాద్‌లోని స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈత కొలనులు, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాలు, సింథటిక్ అ÷-లథెటిక్ ట్రాక్స్, ఫుట్‌బాల్ గ్రౌండ్స్, స్కేటింగ్ ట్రాక్స్, వాటర్ స్పోర్ట్స్, ఇతర క్రీడలకు సంబంధించీ వసతులు ఉన్నాయని సీఎం వివరించారు. 2002లో నేషనల్ గేమ్స్, 2003లో ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, 2007లో ప్రపంచ మిలటరీ గేమ్స్ హైదరాబాద్ వేదికగా జరిగిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. తెలంగాణలో యువత క్రీడా నైపుణ్యాల వెలికితీసేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని

➢ మిగతా 2వ పేజిలో..



# ఉక్రెయిన్ చేరుకున్న ప్రధాని మోడీ

### జెలెన్‌స్కీతో భేటీ..స్మారక ప్రాంతం సందర్శన

కీవ్,ఆగస్ట్23( (( నిజం చెపుతాం న్యూస్ )

భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. భేటీలో ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని అమరుల స్మారక ప్రాంతానికి చేరుకున్న మోదీకి జెలెన్‌స్కీ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మోదీని అలిగనం చేసుకొని అక్కడి నుంచి రష్య దాడిలో మరణించిన చిన్నారుల స్మారక ప్రాంతానికి తీసుకొళ్లారు. వెళ్లే సమయంలో జెలెన్‌స్కీ భుజంపై చేతులు వేసిన మోదీ ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. అక్కడ మరణించిన చిన్నారులకు మోదీ నివాళులర్పించారు.

ఆ తర్వాత రష్యా దాడితో దెబ్బతిన్న ఉక్రెయిన్‌లో ఎలాంటి పరిణామలు చోటు చేసుకున్నాయి. ఎంత మేరకు చిన్నాభిన్నామైందో తెలుపుతూ స్థానిక మ్యూజియంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. కాగా, రష్యా-ఉక్రెయిన్ సంక్షోభం పరిష్కార మార్గాలపై ఇరువురు నేతలు చర్చించనున్నారు. అంతకుముందు రెండు రోజుల పోలెండ్ పర్యటనను ముగించుకున్న ప్రధాని మోదీ.. అక్కడి నుంచి 10 గంటల పాటు రైల్‌ఫోర్స్ వన్ రైలులో ప్రయాణించి ఉక్రెయిన్ చేరుకున్నారు. రష్యా- ఉక్రెయిన్.. పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్న దేశాలు. అలాంటి దేశాల మధ్య యుద్ధం ఆపే దిశగా ప్రధాని మోదీ శాంతిమంత్రమెయ్యాలని చూస్తున్నారు. అందుకే రష్యాలో పర్యటించిన ఆరు వారాల తర్వాత ఉక్రెయిన్‌లో పర్యటిస్తున్నారు. 22వ ఇండియా-రష్యా శిఖరాగ్ర సమావేశానికి పుతిన్ ఆహ్వానంతో ఈ ఏడాది జులై 8న మాస్కోలో

➢ మిగతా 2వ పేజిలో..

# మూగజీవాల సంరక్షణలో ప్రభుత్వం నిర్లక్ష్యం

- పశువులకు వ్యాధులు సోకితే సరైన చర్యలు లేవు
- సీఎం రేవంత్‌కు హరీష్ రావు లేఖ

హైదరాబాద్,ఆగస్ట్23( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు లేఖ రాశారు. వ్యవసాయంలో దన్నుగా నిలుస్తూ, పాడిసంపదతో అదనపు ఆదాయాన్ని సమకూర్చే మూగజీవాల సంరక్షణపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం శోచనీయమని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ... పశుసంవర్ధక శాఖ కూడా సీఎం వద్దే ఉన్నప్పటికీ మూగజీవాల మౌనరోదనను మాత్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలకు

➢ మిగతా 2వ పేజిలో..

# నేపాల్‌లో నదిలోకి దూసుకెళ్లిన బస్సు

### 14మంది భారతీయ పర్యాటకుల మృతి

ఖాట్మండ్,ఆగస్ట్23( నిజం చెపుతాం న్యూస్ )

నేపాల్‌లో మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భారత పర్యటకులు ప్రయాణిస్తున్న ఓ బస్సు నదిలోకి దూసుకెళ్లింది. తనాహున్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులున్నారు. వీరంతా భారతీయులే. వీరిలో 14 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర నంబరు ప్లేట్‌తో ఉన్న ఓ ట్రావెల్స్ బస్సు శుక్రవారం ఉదయం నేపాల్ లోని పొఖారా నుంచి కాఠ్‌మాండూ వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. కొండల ప్రాంతంలో అదుపు తప్పి మర్స్యాంగ్డి నదిలో పడిపోయింది. ఈ సమాచారమందుకున్న ఆర్మీ, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల్లో ఇప్పటివరకు 16 మందిని కాపాడగా.. మరో 14 మంది మృతదేహాలను

➢ మిగతా 2వ పేజిలో..

# షూటింగ్‌లో హీరో రవితేజకు గాయం

### స్వల్ప సర్జరీతో ఇంట్లోనే రెస్ట్

హైదరాబాద్,ఆగస్ట్23నిజం చెపుతాం న్యూస్ )

మాస్ మహారాజా రవితేజకు షూటింగ్ లో గాయాలు అయినట్లు తెలుస్తోంది. ఆయన ప్రస్తుతం భాను దర్శకత్వంలో తన 75వ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్లో రవితేజ కుడి చేతికి

➢ మిగతా 2వ పేజిలో..

# రుణమాఫీలో సమస్యల పరిష్కారం

క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ

అందుబాటులోకి ప్రత్యేకంగా మొబైల్ యాప్

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి

➢ మిగతా 2వ పేజిలో..



# టీ ఫైబర్‌కు వడ్డీలేని రుణం ఇవ్వండి

- రూ.1779 కోట్ల మేర వడ్డీ లేని రుణం
- కేంద్రమంత్రి సింధియాను కోరిన సిఎం రేవంత్

న్యూఢిల్లీ,ఆగస్ట్23( నిజం చెపుతాం న్యూస్ )

టీ ఫైబఫైర్ ప్రాజెక్టును భారత్ నెట్ ఫేజ్ 3గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన డీపీఆర్‌ను ఆమోదించాలని

# పిడిఎస్ బియ్యం రీస్లైక్లింగ్.. ట్రేడింగ్ లైసెన్సులతో హైదరాబాదులో విక్రయం

➢ మిగతా 4వ పేజిలో..

# వైకాపా పాలనలో పంచాయితీ వ్యవస్థ నిర్వీర్యం



- గ్రామసభల ద్వారానే అభివృద్ధికి ప్రణాళికలు
- బాధ్యతగా పనిచేయాలన్నదే కూటమి లక్ష్యం
- చంద్రబాబు సమర్థతోనే అప్పుల నుంచి బయటపడగలం
- 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట నిర్వహించిన సభలో పవన్

అన్నమయ్య,ఆగస్ట్23(( నిజం చెపుతాం న్యూస్ )

రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధి కోసం ఆలోచించామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. గ్రామాలకు ఏం కావాలనేదానిపై చిత్తశుద్ధితో ఆలోచిస్తేనే మంచి జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, స్వర్ణ గ్రామాలు చేసుకోవాలనేదే లక్ష్యమన్నారు. గ్రామాలు పచ్చగా ఉంటే మనమంతా హాయిగా ఉంటామన్నారు. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు

➢ మిగతా 2వ పేజిలో..

# వైకాపా పాలనలో పంచాయితీ వ్యవస్థ నిర్వీర్యం

➢ మొదటి పేజి తరువాయి

మండలం మైసూరువారిపల్లెలో 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట నిర్వహించిన గ్రామ సభలో పవన్ కళ్యాణ్ పాల్గొని మాట్లాడారు. గ్రామాభివృద్ధికి ఏం చేయాలన్న అంశంలో గ్రామసభ చాలా ముఖ్యం. ఉన్న నిధులను కూడా దారి మళ్లించిన పరిస్థితి గతంలో చూశాం. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసింది. దీని బలోపేతానికి అన్ని చర్యలు చేపడుతున్నాం అన్నారు. వైసీపీ హయాంలో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యమైందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 75 శాతం గ్రామాల్లో వైసీపీకి చెందిన సర్పంచ్‌లే ఉన్నారన్నారు. రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు.. ప్రతి ఒక్కరూ రాష్ట్ర అభివృద్ధి కోసమే కృషి చేయాలని పవన్ పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగానే అభివృద్ధే కూటమి లక్ష్యమని అన్నారు. దేశభక్తి పంచాయతీల నుంచే రావాలన్నారు. గ్రామస్థాయి నుంచి వచ్చిన నాయకులే జాతీయ స్థాయికి వెళ్లారన్నారు. పంచాయతీ వ్యవస్థ దేశానికి వెన్నెముక అని పవన్ పేర్కొన్నారు. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుందని తెలిపారు. పదవులు తనకు అలంకరణ కాదని.. బాధ్యత అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. చంద్రబాబు అపార అనుభవం ఏపీకి అవసరమని పేర్కొన్నారు.ఏపీని అప్పుల బారి నుంచి తప్పించి.. సంపద సృష్టించేందుకు చంద్రబాబు అనుభవం అవసరమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. చంద్రబాబు నుంచి నేర్చుకోవడానికి తాను ఎప్పుడూ సిద్ధమన్నారు. ప్రభుత్వ భూముల రక్షణకు సరికొత్త చట్టం తెస్తామన్నారు. ఐదేళ్లలో 20 గ్రామసభలు జరిగేలా చూస్తామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్రతి పంచాయతీకి సొంత భూమి ఉండాలన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అవసరమైతే గూండా యాక్టు కూడా తెస్తామన్నారు. గ్రామాల్లో కళాశాలలు, క్రీడా మైదానాలు లేని దుస్థితి నెలకొందని వాపోయారు. ప్రభుత్వ భూములు ఉంటే నిర్మాణాలు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ పరంగా పంచాయతీకి ఆస్తులు లేకపోతే వ్యర్థమేనన్నారు. దాతలు ముందుకొస్తే తాను కూడా నిధులు తీసుకొచ్చి.. క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తానని పవన్ కల్యాణ్ వెల్లడించారు. బాధ్యతల నుంచి తాము పారిపోబోమని.. నిరంతరం పని చేస్తామని పవన్ తెలిపారు. అద్భుతాలు చేయడానికి చేతిలో మంత్రదండం లేదని.. గుండెల నిండా నిబద్ధత ఉందన్నారు. చంద్రబాబు అనుభవం ఏపీకి అవసరమని తాను చాలా సభల్లో చెప్పానన్నారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించగలిగేది ఒక్క చంద్రబాబేనన్నారు. లక్షల మందికి ఒకటో తేదీనే పెన్షన్లు ఇవ్వగలిగారని చంద్రబాబును పవన్ ప్రశంసించారు. తన కంటే బాగా ఆలోచించగలిగేవాళ్ల వెంట నడిచేందుకు తానెప్పుడూ సంకోచించబోనన్నారు. పరిపాలన అనుభవం ఉన్న చంద్రబాబు నుంచి ఎంతో నేర్చుకోవాలనే తపను తనకు ఉందన్నారు. ప్రజల కోసం కూలీ మాదిరిగా పనిచేసేందుకు తాను సిద్ధమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 13,326 పంచాయతీలు బలపడితే రాష్ట్ర అప్పులన్నీ తీర్చగలం. బాధ్యతల నుంచి మేం పారిపోం.. నిరంతరం పనిచేస్తాం. అద్భుతాలు చేయడానికి చేతిలో మంత్రదండం లేదు.. గుండెల నిండా నిబద్ధత ఉంది. సీఎం చంద్రబాబు అనుభవం ఆంధ్రప్రదేశ్‌కు అవసరమని చాలా సభల్లో చెప్పా. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించగలిగేది ఒక్క చంద్రబాబే. లక్షలమందికి ఒకటో తేదీనే పింఛన్లు ఇవ్వగలిగారు. నాకంటే బాగా ఆలోచించ గలిగేవాళ్ల వెంట నడిచేందుకు నేనేమీ సంకోచించను. పాలనానుభవం ఉన్న చంద్రబాబు వద్ద నేర్చుకోవాలనే తపన నాకుంది. ప్రజల కోసం కూలీ మాదిరిగా పనిచేసేందుకు నేను సిద్ధం. వారికి కష్టమొస్తే అండగా ఉంటా. పదవి నాకు అలంకారం కాదు.. బాధ్యతగా ఉంటా. ప్రతి పంచాయతీకి సొంత భూమి ఉండాలి. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే సహించేది లేదు. అవసరమైతే గూండా యాక్ట్ తెస్తాం. ప్రభుత్వ పరంగా పంచాయతీకి ఆస్తులు లేకపోతే వ్యర్థమే. గ్రామాల్లో క్రీడా మైదానాలు కూడా లేని పరిస్థితి ఉంది. దాతలు ముందుకొస్తే నేను కూడా నిధులు తీసుకొచ్చి క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తా. రాయలసీమ నుంచి వలసలు నివారిస్తాం. ఉపాధి అవకాశాలు పెంచుతాం. వలసలను అరికట్టేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ వర్సిటీ తీసుకొస్తాం' అని పవన్‌కల్యాణ్ అన్నారు. ఇకపోతే మైసూరువారిపల్లె సర్పంచ్ కారుమంచి సంయుక్తపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశంసలు కురిపించారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికలంటేనే భయపడే సమయంలో ఆమె బరిలో నిలిచి విజయం సాధించారన్నారు. 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరుతో రైల్వేకోడూరు మండలం మైసూరువారిపల్లెలో నిర్వహించిన గ్రామసభలో పవన్ మాట్లాడారు. 'వైకాపా ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసింది. ఎన్నికల సమయంలో రోడ్లపైకి రావాలంటేనే అందరూ భయపడే పరిస్థితి. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో నిలబడి సంయుక్త విజయం సాధించారు. మిలిటరీలో పనిచేసిన భర్తను కోల్పోయి ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆమె భావించారు. నిజంగా అది నా గుండెను కదిలించింది. సంయుక్త పట్టుదల చేసి ఇలాంటి ఆడబిడ్డలు రాజకీయాల్లో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నా. ఆమె గెలిచాక చాలా ఆనందంగా అనిపించిందని పవన్ కల్యాణ్ అన్నారు.

# మూగజీవాల సంరక్షణలో ప్రభుత్వం నిర్లక్ష్యం

➢ మొదటి పేజి తరువాయి

వ్యాధులు సోకితే తగిన వైద్యం అందించేందుకు ప్రభుత్వ పశువైద్యశాలల్లో మందులు లేని దుస్థితి నెలకొందని అన్నారు. ఎమ్మ్ఙ్గ÷న్సీ మందులు సహా పెయిన్ కిల్లర్స్, విటమిన్స్, యాంటీ బయాటిక్స్ వంటి అన్ని రకాల మందుల సరఫరా 9 నెలలుగా నిలిచిపోయిందని అన్నారు. పాలిచ్చే జీవులకు పొదుగు వాపు, గాలి కుంటు వ్యాధులు సోకితే ఒక్కో మూగ జీవిపై పాడి రైతులు రెండు వేల దాకా ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. ఇది వారికి అదనపు ఆర్థిక భారమవుతుందని చెప్పారు. మూగజీవాల్లో అంతర పరాన్న జీవులను నివారించేందుకు మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులను తప్పనిసరిగా వేయాల్సి ఉంటుందని చెప్పారు. 9 నెలల నుంచి నట్టల నివారణ మందులు సరఫరా చేయకపోవడంతో కాలేయం, జీర్ణాశయం, చిన్నపేగు భాగాల్లో పరాన్న జీవులు చేరి రక్తహీనతకు గురి చేస్తున్నాయని అన్నారు. రోగ నిరోధకశక్తి తగ్గి మూగజీవాలు బలహీనంగా మారుతున్నాయన్నారు. వ్యాధుల బారిన పడ్డ జీవులు ఆస్పత్రుల్లో మందుల కొరత కారణంగా సకాలంలో వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు వాహన ఉద్యోగులు సకాలంలో వేతనాలు అందక నానా అవస్థలు పడుతున్నారని అన్నారు.కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన చెందుతున్నారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించకపోవడం మూగజీవుల సంరక్షణపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపిస్తుందన్నారు. నిర్లక్ష్యం వీడి తగిన చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు కోరారు.

మూగజీవాల్లో అంతర పరాన్న జీవులను నివారించేందుకు మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులను తప్పనిసరిగా వేయాల్సి ఉంటుంది. 9 నెలల నుంచి నట్టల నివారణ మందులు సరఫరా చేయకపోవడంతో కాలేయం, జీర్ణాశయం, చిన్నపేగు భాగాల్లో పరాన్న జీవులు చేరి రక్తహీనతకు గురి చేస్తున్నాయి. దీంతో రోగ నిరోధకశక్తి తగ్గి మూగజీవాలు బలహీనంగా మారుతున్నాయి. దీంతో వ్యాధుల బారిన పడ్డ జీవులు ఆసుపత్రుల్లో మందుల కొరత కారణంగా సకాలంలో వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయి. పశువైద్యశాలల్లో మందులు లేకపోవడంతో మూగజీవాలకు చికిత్స అందించలేక పోతున్నామని, తప్పనిసరి పరిస్థితిలో మందుల చిట్టీ రాసి బయట కొనుగోలు చేసుకోవాలని సూచిస్తున్నట్లు వెటర్నరీ డాక్టర్లు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్యం పాలైన మూగజీవాల వద్దకే వైద్య సిబ్బంది వచ్చి తక్షణ చికిత్స అందించేందుకు గాను 1962 నెంబర్ తో పశువైద్య సంచార వాహనాలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇది దేశానికి రోల్ మోడల్ గా నిలిచింది. దీనిపై ప్రశంసలు కురిపించిన కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని సూచించింది. అంతటి గొప్ప కార్యక్రమ నిర్వహణను మీ ప్రభుత్వం గాలికి వదిలేసింది. సంచార వాహనాల్లో మందుల కొరత కారణంగా అత్యవసర పరిస్థితుల్లో మూగజీవుల ప్రాణాలు కాపాడాలనే సదాశయం నీరుగారిపోతున్నది. మరోవైపు వాహన ఉద్యోగులు సకాలంలో వేతనాలు అందక నానా అవస్థలు పడుతున్నారు. కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన చెందుతున్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు మీరు గాని, ఉన్నతాధికారులు గానీ ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించకపోవడం మూగజీవుల సంరక్షణ పట్ల మీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపిస్తున్నది. ఇప్పటికే గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని అటకెక్కించారు, చేపల పంపిణీని ఆలస్యం చేస్తున్నారు. ఇప్పుడు మందులు సరఫరా చెయ్యక మూగజీవాల మరణాలకు కారణమవుతున్నారు. వానాకాలంలో వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి నిర్లక్ష్యం వీడి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను అని లేఖలో పేర్కొన్నారు.

# రుణమాఫీలో సమస్యల పరిష్కారం

### క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ

### అందుబాటులోకి ప్రత్యేకంగా మొబైల్ యాప్

### వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్23( (నిజం న్యూస్) రైతు రుణమాఫీ చేయడంలో క్షేత్రస్థాయిలో తలెత్తిన సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తుమ్మల వెల్లడించారు. ఈ మేరకు రుణమాఫీ పథకం-2024పై అధికారులతో మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ సమస్యలు పరిష్కరించే దిశగా చేపట్టిన చర్యలను మంత్రి తుమ్మల అధికారులను అడిగి తెలుసుకున్నారు. రూ. 2లక్షలలోపు కుటుంబ నిర్ధారణ లేని

4,24,873 ఖాతాదారుల సమాచారాన్ని సేకరించేందుకు వీలుగా కొత్త యాప్ తీసుకువచ్చినట్లు మంత్రి తెలిపారు. వ్యవసాయాధికారులు స్వయంగా రైతుల ఇళ్లకు వెళ్లిగాని లేదా రైతు వేదికలు, కార్యాలయాల్లో అందుబాటులో ఉండి వారి ఫిర్యాదులు స్వీకరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వివరాలు తప్పుగా నమోదైన 1,44,545 ఖాతాలకు సంబంధించి ఇప్పటికే 41,322 అకౌంట్లు సరి చేసినట్లు మంత్రి వెల్లడించారు. వివిధ బ్యాంకుల్లో ఉన్న ఖాతాదారుల అకౌంట్లలో ప్రభుత్వం జమ చేసే మొత్తాలను అన్నదాతలకు అందేటట్లు చర్యలు తీసుకోవాల్సిందిగా తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. రెన్యువల్ అయిన ఖాతాలకు సొమ్మును తిరిగి చెల్లించేలా, మాఫీ అయిన అకౌంట్లకు సంబంధించి తిరిగి కొత్త రుణాలు మంజూరు చేసే విధంగా బ్యాంకు అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల సూచించారు.

# ఉక్రెయిన్ చేరుకున్న ప్రధాని మోడీ

➢ మొదటి పేజి తరువాయి

పర్యటించారు ప్రధాని మోదీ. ఈ సందర్భంగా పుతిన్‌ను మోదీ ఆత్మీయంగా అలింగనం చేసుకోవడం, వారిరువురూ ఆప్యాయంగా మాట్లాడుకున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో మోదీ రష్యా వైపు ఉన్నారన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. మోదీ రష్యా పర్యటించిన రోజే కీవ్‌లోని ఓ ఆస్పత్రిలో దాడి జరిగింది. రష్యా జరిపిన దాడిలో 37 మంది చిన్నారులు మృతి చెందారు. వారి మరణంపై ఆగ్రహం వ్యక్తం చేసిన జెలెన్‌స్కీ మోదీపై విమర్శలు గుప్పించారు. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య నాయకుడు అక్కడికి వెళ్లి ప్రపంచంలోని అతిపెద్ద క్రిమినల్‌ను కౌగిలించుకోవడం చాలా బాధకరం అని వ్యాఖ్యానించారు. అయినప్పటికీ సమస్యను పరిష్కరించుకోవాలంటే ఘర్షణకు దిగకుండా.. చర్చలు జరిపి పరిష్కరించుకోవాలని మొదటి నుంచి రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య సఖ్యత కోరుకుంటున్న మోదీ.. తాజా ఉక్రెయిన్‌లో పర్యటించడంపై ప్రపంచ దేశాలు తాజాగా పరిణామాల్ని ఆసక్తికరంగా గమనిస్తున్నాయి.ఙ్గ÷లెన్‌స్కీతో ప్రధాని మోదీ రెండో సారి భేటీ అయ్యారు. తొలిసారి ఈ ఏడాది ఇటలీలోని అపులియాలో జరిగిన జీ7 శిఖరాగ్ర సందర్భంగా జెలెన్‌స్కీని కలిశారు. ఆ సమావేశంలో ఉక్రెయిన్-రష్యా మధ్య నెలకొన్న సమస్యల్ని పరిష్కరించేందుకు భారత్ తన శక్తిమేర ప్రయత్నిస్తోందని, చర్చలు-దౌత్యం ద్వారా శాంతికి మార్గం ఉంటుందని ఉక్రెయిన్ అధ్యక్షుడికి ఆయన తెలిపారు. ఉక్రెయిన్‌లో వివాదానికి పరిష్కారం కనుగొనడంలో భారత్ చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉందని జెలెన్‌స్కీకి ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.

# టీ ఫైబర్‌కు వడ్డీలేని రుణం ఇవ్వండి

➢ మొదటి పేజి తరువాయి

కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కేంద్ర టెలికం, కమ్యునికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో భేటీ అయ్యారు. ఆప్టికల్ ఫైబర్ ద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు, జిల్లాలకు నెట్‌వర్క్ కల్పించడమే టీ ఫైబర్ లక్ష్యమని కేంద్ర మంత్రికి వివరించారు. 65,000 ప్రభుత్వ సంస్థలకు జీ2జీ, జీ2సీ సేవలు అందించడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 63 లక్షల గృహాలకు, పట్టణ ప్రాంతాల్లో 30 లక్షల గృహాలకు నెలకు కేవలం రూ.300కే ఇంటర్నెట్, కేబుల్ టీవీ, ఈ -ఎడ్యుకేషన్ సేవలు అందించడం టీ ఫైబర్ లక్ష్యమని చెప్పారు. టీ ఫైబర్ అమలుకుగానూ జాతీయ ఆప్టికల్ఙ్గ÷బైర్ నెట్ వర్క్ (ఎన్ఎఫ్ఓఎన్) మొదటి దశ మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి త్వరగా అందించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఎఫ్ఓఎన్ మొదటి దశ నుంచి భారత్ నెట్ మూడో దశకు మార్చడానికి తెలంగాణ గవర్నమెంట్ పంపించిన డీపీఆర్‌ను ఆమోదించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న భారత్ నెట్ ఉద్యమి ప్రోత్సాహక పథకాన్ని టీ ఫైబర్ కు వర్తింపజేయాలన్నారు. అదే విధంగా.. టీ ఫైబర్ ఇంప్లిమెంట్‌కు రూ.1779 కోట్ల మేర వడ్డీ లేని దీర్ఘకాలిక రుణాన్ని ఇవ్వాలని ఈ సందర్భంగా జ్యోతిరాదిత్యా సింధియాకు సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు.

# షూటింగ్‌లో హీరో రవితేజకు గాయం

➢ మొదటి పేజి తరువాయి

గాయమైనట్లుగా తెలుస్తోంది. గాయంతోనే రవితేజ షూటింగ్‌లో పాల్గొన్నట్లుగా చెబుతున్నారు. అయితే కుడి చేతికి అయిన గాయం ఎక్కువ కావడంతో యశోద ఆసుపత్రిలో రవితేజకు శస్త్ర చికిత్స చేయించినట్లుగా తెలుస్తోంది. దీంతో ఆరు వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని రవితేజకు వైద్యులు సూచించారు. ఇక రవితేజకు శస్త్ర చికిత్స జరిగిందని ఆయనకు ఆపరేషన్ జరిగిందంటూ రవితేజ పిఆర్ టీం వెల్లడించింది. రవితేజ ఇటీవల 75వ సినిమా షూటింగ్లో పాల్గొంటున్న సమయంలో ఆయన కుడి చేతి కండరాలకు ప్రమాదం జరిగిందని వెల్లడించారు. అయితే గాయం ఉన్నప్పటికీ నిర్మాతల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని షూట్ కొనసాగించాడని, అయితే దురదృష్టవశాత్తు ఆ గాయం మరింత ముదిరిందని చెప్పుకొచ్చారు. డాక్టర్లను సంప్రదిస్తే శాస్త్ర చికిత్స చేయాల్సిందేనని చెప్పడంతో చివరికి శాస్త్రవేత్త చేయించుకున్నారని పూర్తిగా కోల్పోవడానికి ఆరు వారాల బెడ్ రెస్ట్ అవసరమవుతుందని వైద్యులు సూచించినట్లు పిఆర్ టీం వెల్లడించింది. ఇక రవితేజ ఇటీవల మిస్టర్ బచ్చన్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. హరీష్ శంకర్ డైరెక్షన్లో తెరకెక్కిన ఈ సినిమాలో భాగ్యశ్రీ హీరోయిన్గా నటించింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చింది.

# నేపాల్‌లో నదిలోకి దూసుకెళ్లిన బస్సు

➢ మొదటి పేజి తరువాయి

గుర్తించినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ రిలీఫ్ కమిషనర్ స్పందించారు. స్థానిక అధికారులతో మాట్లాడి సమాచారం తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ఏడాది జూన్‌లోనూ నేపాల్ లో ఇలాంటి దుర్ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో రెండు బస్సులు నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో ఏడుగురు భారతీయులు సహా 60 మందికి పైగా ప్రయాణికులు గల్లంతయ్యారు.

# ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు మేం సిద్ధం

➢ మొదటి పేజి తరువాయి

నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్పోర్ట్స్ యూనివర్సిటీల్లో క్రీడలకు సంబంధించిన అన్నీ రకాల శిక్షణ, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆయనకు చెప్పారు. విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అవసరమైన ఆర్థికసాయం అందజేయాలని మాండవీయను కోరారు. క్రీడా వసతుల అభివృద్ధి కోసం ఖేలో ఇండియా పథకం కింద విడుదల చేసే నిధుల మొత్తాన్ని తెలంగాణకు పెంచాలని విన్నవించారు. జీఎంసీ బాలయోగి స్టేడియం, షూటింగ్ రేంజ్, ఎల్బీ స్టేడియం, హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం అభివృద్ధికి సమర్పించిన డీపీఆర్‌లను ఆమోదించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 23 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం పల్ల గట్టు తండా,లోని శ్రీను,తండ్రి ఇచ్చా,కి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 60,000 అరవై వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్, చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేలోతు బిచ్చునాయక్,ఆధ్వర్యంలో గన్న నాయక్,ఇచ్చ నాయక్ చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేసింది

**బానోతు కిషన్ నాయక్, పల్లగట్టు తండా,మాజీ సర్పంచ్, సింగిల్ విండో డైరెక్టర్**



సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 23 (నిజంచెపుతాం):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం,2 రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి,రైతులకు అండగా ఉందని ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిందని బానోతు కిషన్ నాయక్, పల్లగట్టు తండా,మాజీ సర్పంచ్, సింగిల్ విండో డైరెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని తెలియ జేస్తూ, అందరికీ సకాలంలో రుణాలు మాఫీలు జరిగాయని,చిన్నచిన్న సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులు స్పందించి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలియజేశారు.చిన్న చిన్న సమస్యలను ప్రతిపక్షాలు కావాలనీ రాధాంతం చేస్తున్నాయని ఈ పద్ధతి మానుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డైరీ చైర్మన్ గా ఎన్నికైన గుత్తా అమిత్ రెడ్డికి శుభాకాంక్షలు..



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 23 (నిజంచెపుతాం):డైరీ డెవలప్మెంట్ కో ఆపరేటివ్ గా ఫెడరేషన్ లిమిటెడ్ సంస్థకు చైర్మన్ గా ఎన్నికైన గుత్తా అమిత్ రెడ్డి,ని యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల నాయకులు శుక్రవారం రోజున హైదరాబాదులో వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు,ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు, గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు,బద్దం వెంకట్ రెడ్డి,గుదే లింగస్వామి,చీలివేరు రమేష్,చౌటుప్పల్ మల్లికార్జున స్వామి అధ్యక్షులు ఆవుల యేసు యాదవ్,ఆవుల రాజు యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన చిన్ననాటి మిత్రులు



వలిగొండ ఆగస్టు 23 (నిజం చెపుతాం)

వలిగొండ పట్టణానికి చెందిన వేముల నరేష్ (రైల్వే పోలీస్ కానిస్టేబుల్) ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా ఆయన దశదినకర్మ సందర్భంగా చిన్ననాడు తనతోపాటు పదవ తరగతి చదివిన 2004-05 బ్యాచ్ కు చెందిన మిత్రులు ఆర్థిక సహాయంగా 1,08,000 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నరేష్ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కునపూరి శ్రీశైలం, బాసోజు బాలాచారి, రచ్చ ఆనంద్, బొడిగె రాజు, మిర్యాల అశోక్, మల్గ కృష్ణ, పాండు, బొడిగె లింగస్వామి, కిరణ్, ఉపేందర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ పరివర్తన్ కార్యక్రమం - కే ఎన్ ఎం డిగ్రీ కాలేజ్, మిర్యాలగూడ







మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 23 (నిజం చెపుతాం)

నల్లగొండ జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చే లక్ష్యంతో మిషన్ పరివర్తన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో ఈరోజు కే ఎన్ ఎం డిగ్రీ కాలేజ్ మిర్యాలగూడ ప్రాంగణంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించబడింది.ఈ సదస్సులో డి.ఎస్.పి రాజశేఖర్ రాజు మారకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటి నివారణలో భాగంగా తీసుకోవాల్సిన చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే, సైబర్ నేరాలు, డయల్-1930, షీ టీం మరియు డయల్-100 వంటి ప్రాముఖ్యమైన సేవల గురించి కూడా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో టూ టౌన్ సి ఐ నాగార్జున , వన్ టౌన్ ఎస్ ఐ లు సుధీర్ కుమార్ మరియు శేఖర్ గార్లు పాల్గొని, యువతను మారకద్రవ్యాల బారిన పడకుండా ఉండేందుకు పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో అవగాహన పెంపొందించడం, నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ను మాదకద్రవ్యాల రహిత ప్రాంతం గా మార్చడం లక్ష్యంగా జిల్లా పోలీసులు చొరవ చూపించారు.

## ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 23 (నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుపేద ఆడబిడ్డ పెండ్లికి అండగా నిలబడి మరోసారి మానవత్వం చాటుకున్నారు. నారాయణపురం మండలంలోని జనగాం గ్రామానికి చెందిన అనమోని లింగస్వామి,కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.లింగస్వామి కూతురు వివాహం శుక్రవారం చౌటుప్పల్ లోని జయశ్రీ గార్డెన్లో జరిగింది.వివాహానికి హాజరైన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుపేద ఆడబిడ్డ పెండ్లికి రూ, 50 యాభై వేల ఆర్థిక సహాయం అందజేశారు.

## జలమయమైన పాఠశాల ప్రాంగణం

-ఊడుతున్న పెచ్చులు బలహీనమైన కప్పులు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 23 (నిజం చెపుతాం)

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మిర్యాలగూడ మండలం తడకమళ్ళ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషగిరి శర్మ సందర్శించి శిథిలావస్థలో ఉన్న నాలుగు తరగతి గదులను ఖాళీ చేయించి నిర్మాణంలో ఉన్న తరగతి గదులలో విద్యార్థులు కూర్చునే విధంగా చర్యలు తీసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో వర్షపునీరు నిండి ఉండుటను గమనించి గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగించుటకు ఆదేశించినారు. మండల పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శిథిలావస్థలో ఉండి పై కప్పులు బలహీనంగా ఉన్న పెచ్చులు ఊడుతున్న అటువంటి గదులలో విద్యార్థులను కూర్చోబెట్టకూడదని తెలిపారు. వర్షాభావం వలన బలహీనంగా ఉన్న ప్రహరీ గోడల వద్ద, విద్యుత్ స్తంభాల వద్దకు విద్యార్థులు వెళ్లకుండా జాగ్రత్తలు వహించాలని పేర్కొన్నారు. ఆయనతో పాటు మండల విద్యాధికారి బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు ఇందిరా, రాజీవ్ గాంధీ విగ్రహాలపై మాట్లాడే హక్కు లేదు: మహ్మద్ గౌస్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 23 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ గౌస్ బుధవారం కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కేటీఆర్, రాష్ట్రంలో ఇందిరా గాంధీ విగ్రహాలు ఎక్కువయ్యాయని, వాటిని తొలగిస్తామని చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానేతల గురించి కేటీఆర్‌కు మాట్లాడే హక్కు లేదని గౌస్ పేర్కొన్నారు.మహ్మద్ గౌస్ మాట్లాడుతూ, "కేటీఆర్ తండ్రి కేసీఆర్ గతంలో పాస్‌పోర్టు బ్రోకర్‌గా పనిచేశారని, ఆయన చెల్లెలు కవిత ప్రస్తుతం ఢిల్లీ మద్యం కుంభకోణంలో జైలులో ఉన్నారని" ఆరోపించారు. కేటీఆర్ పబ్బులు, క్లబ్బులు నిర్వహిస్తున్నారని, హైదరాబాద్‌లో గంజాయి, డ్రగ్స్ వ్యాపారం వెనుక ఆయన కుటుంబం హస్తం ఉందని కూడా గౌస్ విమర్శించారు.

గౌస్ మరోసారి హెచ్చరిస్తూ, "కేటీఆర్ రాజీవ్ గాంధీ విగ్రహాలపై మళ్లీ మాట్లాడితే, కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్రంగా స్పందిస్తారని" హెచ్చరించారు.

గౌస్ చేసిన వ్యాఖ్యలు, కేటీఆర్ వ్యాఖ్యల పట్ల విపక్షాల నుండి వ్యతిరేకతను చూపిస్తున్నాయి, తెలంగాణలో రాజకీయ పరిణామాలను మరింత వేడెక్కిస్తున్నాయి.

## ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ ఆగస్టు 23(నిజం చెపుతాం)

మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన అనపర్తి కవిత గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందడం జరిగింది. పేద కుటుంబం కావడంతో వారి కుటుంబానికి గోలిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచి రాములు 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పులిగిల్ల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుగ్గ వెంకటేశం, వాకిటి సంజీవ రెడ్డి, పాశం స్వామి, జక్కిడి చంద్రారెడ్డి, పర్వతం రాజు, కొమ్మిడి వెంకట్ రెడ్డి, మంద రాజు, బండారు మైసయ్య, పల్లెర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ కుటుంబానికి భరోసా ఇచ్చిన బత్తుల



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్ట్ 23 (నిజం చెపుతాం)

నిన్న రాత్రి మిర్యాలపట్టణం ఇందిరమ్మ కాలనీ 6వ వార్డుకు చెందిన భగవాన్ గారు గాంధీ హాస్పిటల్‌లో దురదృష్టవశాత్తు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, భగవాన్ సొంత ఊరు నేతపురం గ్రామానికి వెళ్ళి, అతని పార్థివ దేహానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేసి, భవిష్యత్తులో వారికి అన్ని విధాలా తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు.

ఆయన ఇచ్చిన హామీల్లో ముఖ్యాంశాలు:

1. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం: భగవాన్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ.2. పిల్లల విద్య కోసం: భగవాన్ పిల్లల చదువులకు అయ్యే ఖర్చులను తానే భరిస్తానని భరోసా.ఈ సందర్భంగా, మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, దామరచర్ల సీనియర్ నాయకులు నాగు నాయక్, 17వ వార్డు కౌన్సిలర్ రవి నాయక్, ఇందిరమ్మ కాలనీ 6వ వార్డు నాయకులు పాల్గొన్నారు.

## చందన స్కూల్ ద్వారా కేరళ వయనాడ్ వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ

స్థానిక సీఐ అశోక్ రెడ్డి చేతుల మీదుగా సీఎం డిస్ట్రెస్ రిలీఫ్ ఫండ్ కు అందజేత




చౌటుప్పల్,ఆగస్టు23 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చందన స్కూల్లో కేరళలోని వయనాడ్ వరద బాధితుల సహాయార్థం స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయినులు మరియు పాఠశాల యాజమాన్యం అందరూ కలిసి 17000/- వేల రూపాయలను విరాళంగా సేకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సిఐ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.సీఐ చేతుల మీదుగా విరాళాలను సీఎం డిస్ట్రెస్ రిలీఫ్ ఫండ్ కు శనివారం అందజేశారు.ఈ సందర్భంగా సిఐ

మాట్లాడుతూ వయనాడ్ ప్రాంత ప్రజలు వరదల వల్ల సర్వస్వం కోల్పోయరని,వారిని ఆదుకోవడం కోసం తమ వంతు సామాజిక బాధ్యత వహించి విరాళాలు సేకరించినందుకు చందన స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయురాళ్లు మరియు స్కూల్ యాజమాన్యాన్ని ప్రశంసించారు.పాఠశాల యాజమాన్యం ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా పిల్లలకు చిన్నతనం నుండే ఎదుటి వారికి మరియు ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం వంటి నైతిక బాధ్యతలను అలవర్చుకుంటారని తెలిపారు.విద్యార్థినీ విద్యార్థులు ప్రతిరోజు వార్తాపత్రికలు చదివి వాటిలోని సమాచారాన్ని గ్రహించి,మంచి స్థాయిలోకి వెళ్లాలని విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి,డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్, ఉపాధ్యాయినీలు కే.స్వప్న,పద్మ,గీత రేణుక,స్వప్న జగదీశ్వరి,అర్చన, కవిత,శ్రీలత,రమ దీప,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## జనగాం హైస్కూల్ లో సీసీ కెమెరాలు ప్రారంభించిన నారాయణపురం ఎస్ఐ జగన్



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 23 (నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండలం లోని జనగాం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో,పూర్వ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను నారాయణపురం ఎస్ఐ జగన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన గ్రామ యువకులు,ప్రజలు పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. పాఠశాల ప్రాంగణంలో అసాంఘిక కార్యకలాపాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంతోమంది మేధావులను అందించిన పాఠశాలను, భవిష్యత్తు తరాలకోసం కాపాడుకోవాల్సిన అవసరం వుందన్నారు.హెడ్ మాస్టర్ ఉదయ,మాట్లాడుతూ పాఠశాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి పూర్వ విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయ బృందం కూడా తమవంతు కృషి చేసి మంచి ఫలితాలు వచ్చే విధంగా తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,గ్రామ యువకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్.. ట్రేడింగ్ లైసెన్సులతో హైదరాబాదులో విక్రయం



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 23 (నిజం చెపుతాం)

పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్ చేస్తూ భారీ మోసానికి పాల్పడుతున్న సంఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడలో చోటుచేసుకుంది. భారీ మోసాలకు పాల్పడుతున్న 9 మంది ముఠాను మిర్యాలగూడ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు.

శుక్రవారం మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పూర్తి వివరాలు వెల్లడించారు. మిర్యాలగూడ మండలం జంకు తండాలోని శ్రీ లక్ష్మి మినీ ప్యాడి రైస్ మిల్ వద్ద రెండు వాహనాలలో పిడిఎస్ బియ్యం ఉన్నాయని సమాచారం మేరకు అక్కడికి వెళ్లి విచారించి బియ్యం పట్టుకున్నట్లు తెలిపారు. రెండు వాహనాలలో 391 బస్తాలలో ఉన్న 200 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం సీజ్ చేసి విచారణ చేసినట్లు తెలిపారు.మిల్లు యజమాని అయిన ధనావత్ నరేందర్ చిన్నచిన్న పిడిఎస్ అక్రమ వ్యాపారం చేసే వారి వద్ద నుంచి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేస్తాడు. ఆ బియ్యంను తన మిల్లులో పాలిష్ పట్టి నూకల గా మార్చి కొంతమంది వ్యాపారుల ట్రేడింగ్ పేపర్లను ఉపయోగించి హైదరాబాద్ లో విక్రయిస్తాడు. హైదరాబాదులోని తను ఒప్పందం చేసుకున్న కంపెనీలకు విక్రయించగా వారు బేవరేజ్ కంపెనీలకు పంపిస్తారని విచారణలో తేలింది.

ధనావత్ నరేందర్ అనే వ్యక్తి రమావత్ శ్రీను, ధీరావత్ సోనీ, ఊట్ల వెంకటేశ్వరరావు, పసుమర్తి నాగేశ్వరరావు, బీర్ల వెంకట్ రెడ్డి వద్ద నుంచి ఈ పిడిఎఫ్ ను కొనుగోలు చేశాడు. అదేవిధంగా ట్రేడింగ్ కంపెనీల లైసెన్సులు కలిగిన పోతుగంటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, కొమ్మన పట్టాభిరామయ్య అనే వ్యక్తుల వద్ద నుండి వారు ట్రేడింగ్ పేపర్లను తీసుకొని నూకలుగా మార్చిన పిడిఎఫ్ బియ్యాన్ని హైదరాబాద్ కు భారీ ఎత్తున తరలిస్తున్నాడు. కాగా 9 మందిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు డి.ఎస్.పి పేర్కొన్నాడు.

## పైలెట్ ప్రాజెక్టులో భాగంగా కొనసాగుతున్న భూ సర్వే.



తిరుమలగిరి (సాగర్ ) ఆగస్టు 23(నిజం చెప్తాం న్యూస్ )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలపై తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు ఎంపిక చేసిన భాగంగా మండలంలోని చింతలపాలెం గ్రామ శివారులో సర్వే నెంబర్ 22, 222, 223 లో సర్వేయర్ %ూణ% శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూ సర్వే కొనసాగుతుంది. ఈ సందర్భంగా %ూణ% శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో ఉన్న ప్రతి సర్వే నెంబర్ కు సర్వే టీం వస్తుంది. కాస్తు, కబ్జా లో ఉన్న రైతులంతా సహకరించి సహకరిస్తే పూర్తిగా సర్వే చేయడానికి వీలవుతుందని అన్నారు. ఈ పైలెట్ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్ యువజన నాయకులు బూడిద పాండురంగా, జటావత్ పరమేష్, రైతులు అంజి, లింగయ్య, యేసు, దశరథ్, సర్వేయర్ హరీష్, లింగస్వామి, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య యాత్రను విజయవంతం చేయండి



వలిగొండ ఆగస్టు 23 (నిజం చెపుతాం)

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం సెప్టెంబర్ 1న భువనగిరిలో బైకు ర్యాలీ ఉంటుందని వలిగొండ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ప్రతి ఉద్యమకారుడు చైతన్య యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ట్రినిటీ హైస్కూల్లో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం



చౌటుప్పల్,ఆగస్టు23 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండల కేంద్రం లోని ట్రినిటీ పాఠశాల నందు శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ట్రినిటీ పాఠశాలలో విద్యార్థులకు చంద్రయాన్ 3 చంద్రునిపై విజయవంతంగా దక్షిణ ధ్రువం వైపు లాండింగ్ అయిన రోజును జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుతామని విద్యార్థులకు అంతరిక్ష దినోత్సవం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ట్రినిటీ పాఠశాల చైర్మన్ కేవీపీ కృష్ణారావు డైరెక్టర్,కం.ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చీకటి జీఓ సిపిఎస్ 28 దగ్ధం



ఓపీఎస్ అమలు పరచాలి      మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 23(నిజం చెపుతాం). ఉద్యోగ,ఉపాధ్యాయులకు శాపంగా వున్న జీఓ 28ను వెంటనే రద్దు చేయాలని పీఆర్టియు అధ్యక్షులు సత్యనారయణ, బంజారా ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్ నాయక్ లు డిమాండ్ చేశారు.శుక్రవారం సిపిఎస్ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు మండలంలోని చెన్నైపాలెం ఉన్నత పాఠశాలలో జీఓ28 కాపీలను దగ్ధం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో రాత్రికి రాత్రి ఒప్పదం చేసుకొని జీఓను తీసుకవచ్చిందని చెప్పారు. ముప్పై ఏళ్ళకు పైగా సర్వీస్ పూర్తి చేసుకునే ఉద్యోగులకు రిటైర్డ్ ఐన తర్వాత పెన్షన్ లేకపోవడం బాధాకరమన్నారు. సిపిఎస్ జీఓతో ఉపాద్యాయ,ఉద్యోగుల హక్కులను పాలక పక్షాలు హరించివేశయని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు తక్షణం సీపీఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ తీసుకురావాలని కోరారు.అదేవిధంగా నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి,ఉపాద్యాయులు సైదయ్య, శ్రీనివాస్,లక్ష్మి,ఝాన్సి,నరేందర్,విజయలక్ష్మి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలు ఉపాద్యాయులు శ్రీను,తిరుపతమ్మ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కొదమగుండ్ల వెంకన్నకు ఘన నివాళి -తాళ్లపల్లి రవి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 23(నిజం చెపుతాం)

అన్నపరెడ్డిగూడెం వాస్తవ్యులైన కొదమగుండ్ల వెంకన్న అనారోగ్యంతో మృతి చెందినాడు వారి ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నాగటి జోసెఫ్ మౌర్య నల్లగొండ జిల్లా ఎంపీటీసీ ల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి సిహెచ్ వెంకటయ్య తదితరులు ఉన్నారు

## నూతన వధూవరులకు ఆశీర్వాదం-కేతావత్ శంకర్ నాయక్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 23(నిజం చెపుతాం).      పలు శుభకార్య కార్యక్రమంలో పాల్గొన్న నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్.

## ఇన్స్పైర్డ్ అండ్ ఇగ్నైట్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు




బోయిని శ్రవణ్ కుమార్,బోయిని సంపత్,వరుణ్ అయ్యప్ప

చౌటుప్పల్,ఆగస్టు23. (నిజంచెపుతాం):

మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం కలలు కన్న గొప్ప భారతదేశాన్ని నిర్మించడం ఇప్పుడు ఉన్న విద్యార్థులతో సాధ్యమవుతుందని బోయిని శ్రవణ్ కుమార్ అన్నారు.శుక్రవారం కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల,కళాశాలలో ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఆర్గనైజేషన్ ప్రముఖ ఇండస్ట్రియలిస్ట్,మాజీ ఎమ్మెల్యే కే.లక్ష్మారెడ్డి సహకారంతో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులను పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ కుందూరు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బోయిని శ్రవణ్ కుమార్, బి.సంపత్,వరుణ్ అయ్యప్పలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు జీవిత లక్ష్యం,మానవతా విలువలు,తల్లిదండ్రులు, గురువులు,పాఠశాల వంటి అంశాలపై విలువలను గురించి తెలుపుతూ మోటివేషన్ చేశారు.విద్యార్థులు చదువుతోపాటు వ్యక్తిత్వ వికాసాన్ని కూడా పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు ఏపీజే అబ్దుల్ కలాం ఆశించినట్లుగా గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న భయాన్ని పోగొట్టుటకు వారిచే మాట్లాడించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కుందూరు నారాయణరెడ్డి,ఏటీపీ అనురాగిణి,ఫిజికల్ డైరెక్టర్ గడ్డం రామయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చందన స్కూల్ ద్వారా కేరళ వయనాడ్ వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ

స్థానిక సీఐ అశోక్ రెడ్డి చేతుల మీదుగా సీఎం డిస్ట్రెస్ రిలీఫ్ ఫండ్ కు అందజేత

చౌటుప్పల్,ఆగస్టు23 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చందన స్కూల్లో కేరళలోని వయనాడ్ వరద బాధితుల సహాయార్థం స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయినులు మరియు పాఠశాల యాజమాన్యం అందరూ కలిసి 17000/- వేల రూపాయలను విరాళంగా సేకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సిఐ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.సీఐ చేతుల మీదుగా విరాళాలను సీఎం డిస్ట్రెస్ రిలీఫ్ ఫండ్ కు శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా సిఐమాట్లాడుతూ వయనాడ్ ప్రాంత ప్రజలు వరదల వల్ల సర్వస్వం కోల్పోయరని,వారిని ఆదుకోవడం కోసం తమ వంతు సామాజిక బాధ్యత వహించి విరాళాలు సేకరించినందుకు చందన స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయురాళ్లు మరియు స్కూల్ యాజమాన్యాన్ని ప్రశంసించారు.పాఠశాల యాజమాన్యం ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా పిల్లలకు చిన్నతనం నుండే ఎదుటి వారికి మరియు ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం వంటి నైతిక బాధ్యతలను అలవర్చుకుంటారని తెలిపారు.విద్యార్థినీ విద్యార్థులు ప్రతిరోజు వార్తాపత్రికలు చదివి వాటిలోని సమాచారాన్ని గ్రహించి,మంచి స్థాయిలోకి వెళ్లాలని విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి,డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్, ఉపాధ్యాయినీలు కే.స్వప్న,పద్మ,గీత రేణుక,స్వప్న జగదీశ్వరి,అర్చన, కవిత,శ్రీలత,రమ దీప,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల తీరును వ్యతిరేకిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన




యాదగిరిగుట్ట,ఆగష్టు23(నిజంచెపుతాం)

బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ప్రతిష్టను దెబ్బతీసినందుకు అందుకు నిరసనగా బీజేపీ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ ఆద్వర్యం లో పట్టణం లో నల్ల బాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కర్రె ప్రవీణ్, మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యం మాట్లాడుతూ కొండపైన రాజకీయం చేయడం సిగ్గుచేటు బీఆర్ఎస్ నాయకులు వచ్చి స్వామివారి దగ్గర ప్రమాణం చేయడము తరువాత కాంగ్రెస్ నాయకులు వచ్చి నీళ్ల ట్యాంకర్లతో ఆలయ పరిసరాలను శుభ్రం చేయడం,ఈ విషయంలో ఈవో కు ఏమీ తెలియనట్లు వ్యవహరించడం. రాజకీయాలు ఏమైనా ఉంటే కొండ కింద చేసుకోండి అంతేకానీ మీ రాజకీయ శపదాలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిని ఎంచుకోవడం భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమే కాబట్టి దేవాలయ విషయంలో పవిత్రతను దెబ్బతీసే విధంగా ఇలాంటి కార్యక్రమాలు చేస్తే మున్ముందు బుద్ధి చెప్పక తప్పదు నిన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,వీరితోపాటు ముఖ్య నాయకులు అందరూ కొండపైకి వెళ్లి స్వామివారి యొక్క మాడవీధులలో ప్రమాణచేయడం. దీని ఖండిస్తూ స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనుచరులు కొండపైకి వెళ్లి ఆలయ పరిసరాలను శుభ్రం చేయడం అనేది సమంజసం కాదని తీవ్రంగా విమర్శించారు.ఈ కార్యక్రమం లో పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి,గజం సంతోష్ ,బోడా బుచ్చి బాబు,మందోజు నరేష్,బూడిద నవీన్, భువనగిరి శ్యామ్,రంగా సత్యం,దొమ్మట నరేష్,కర్రె లక్ష్మయ్య ,వాల్మీకి అజయ్ ,పలుగుల సురేష్,ఆకుల దేవేందర్,శివరాతీ శ్రీశైలం,వంశీ,కంసని చిన్న,వంగ శ్రీకాంత్,సంద ప్రవీణ్ శరత్ రెడ్డి పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# అడ్డు అదుపు లేని కరెంటు కోతలకు స్వస్తి పలకండి



సూర్యాపేట జిల్లా ఆగస్టు 23 నిజం చెపుతా%శీ% న్యూస్

ప్రజలకుజవాబుదారితనంగాలే ని లైన్ మెన్ ల పట్ల చర్య తీసుకోండి

నేరేడుచర్ల ట్రాన్స్ కో ఏఈ కి సిపిఐ విజ్ఞప్తి

ఉద్యోగం ఇష్టం లేకపోతే రాజీనామా చేయండి

నేరేడుచర్ల పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు అడ్డు అదుపు లేనిపూ లేని కరెంటు కోతలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని కరెంటు కోతలు నివారించేందుకు ట్రాన్స్కో ఏ ఈ చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు

శుక్రవారం నాడు ఆయన నేరేడుచర్ల విద్యుత్ కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ....

అసలే తీవ్రమైన ఉక్కపోత తో ప్రజలు అల్లాడుతున్నారని, విపరీతమైన దోమల వల్ల చికున్ గున్యా,, డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఓ పక్క ప్రభుత్వ దవాఖానాల్లో సరైన వైద్యం మందులు ల్యాబ్ లు అందుబాటులో లేక ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తుంటే టెస్టుల పేరిట మందుల పేరిట వేలాది రూపాయలు రోగుల నుంచి దోపిడి చేస్తున్నారని మెడికల్ మాఫియా రింగ్ లా ఏర్పడి స్థానిక ఆర్ మ్ పి డాక్టర్ల ద్వారా పేషెంట్లను రప్పించుకుని వారి ఇల్లు, వళ్ళు గుల్ల చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు ముఖ్యంగా నేరేడుచర్ల పట్టణం మరియు పరిసర గ్రామాల్లో చిరుజల్లు పడినా గంటలకొద్దీ కరెంటు తీసివేస్తున్నారని, కొద్దిపాటి గాలి వీచినా కరెంటు కోతలు విధిస్తున్నారని, ఊర్లలో గాలి రాకుండా వర్షాకాలంలో జల్లులు పడకుండా ఉంటాయా అని ఆయన ప్రశ్నించారు

అయినదానికి కానిదానికి చీటికిమాటికి కరెంటు కోతలు విధిస్తున్నారని, గత వారం రోజులుగా రోజుకు 20 నుంచి 25 సార్లు కరెంటు తీసివేస్తున్నారని, ముఖ్యంగా రాత్రి వేళలో కరెంటు పోతే తిరిగి ఎప్పుడొస్తుందో తెలియదని పరిస్థితి నేరేడుచర్లలో నెలకొని ఉన్నదని, జీతాలు తీసుకొని ప్రజలకు సర్వీసు అందించలేని ఉద్యోగులు ట్రాన్స్ఫర్ చేయించుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లాలని లేదా ఉద్యోగాలకు రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలని ఆయన హితవు పలికారు కార్యక్రమంలో పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, రైతు సంఘం మండల కార్యదర్శి కటికోల వెంకన్న యువజన సమాఖ్య నాయకుడు కొండా నవీన్ పాల్గొన్నారు

# సదాచార్ ట్రస్ట్ చేస్తున్న సేవలు సమాజంలో మరువలేనివి



సమాచార్ ట్రస్టు కన్వీనర్ ఈగ దయాకర్ గుప్తా

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 23 నిజం చెపుతాం

భావితరాలకు మన సనాతన ధర్మం తెలియపరచడంతో పాటు ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవడమే లక్ష్యంగా సదాచార్ ట్రస్ట్ సేవలందిస్తుందని ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రం లోని విద్యానగర్ లో గల సదాచార్ ట్రస్ట్ సేవా మందిర్ లో ఆర్థికంగా వెనుకబడిన బీరోలు గ్రామానికి చెందిన అక్కినపల్లి అచ్చయ్య, ఆదిలక్ష్మి పుత్రిక భవాని వివాహం నిమిత్తం సదాచార్ ట్రస్ట్ సభ్యులు బొమ్మిడి మహేష్, అనిత దంపతుల సహకారం తో మంగళసూత్రం, మట్టెలు అందచేశారు, నూతన వస్త్రములను వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ పసుపర్తి జ్యోతి కృష్ణమూర్తి అందచేశారు. ఈ సందర్బంగా ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త మాట్లాడారు. శ్రీ వామనాశ్రమ మహా స్వామీజీ వారి ఆశీర్వచనంతో ట్రస్ట్ అధ్యక్షులు సాయి ఈశ్వర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 90 మంది నిరుపేద వధువులకు దాతల సహకారం తో పుస్తె, మట్టెలు, నూతన వస్త్రములను అందించామని, అందులో ఒక్క సూర్యాపేట జిల్లా లోనే 60 మంది వధువులకు పుస్తెలు,మట్టెలు, నూతన వస్త్రములను అందచేసినట్లు తెలిపారు, హిందూ మతం లోని నిరుపేద కుటుంబాలకు చెందిన వారు వివాహం చేసుకునే వధువు పెళ్లి పత్రిక, వధువు ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు తో ముందుగా సంప్రదించాలని తెలిపారు.

ఈ కార్యక్రమం లో దాతలు బొమ్మిడి మహేష్, అనిత దంపతులు,సదాచార్ ట్రస్ట్ సభ్యులు మిర్యాల శివకుమార్, కవిత, ఈగా విజయలక్ష్మి, పద్మావతి,పసుపర్తి కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు........

# ఆగస్టు 26.27.28 తేదీలలో జరిగే వ్యకాస రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి.



వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

సూర్యాపేట ఆగస్టు 23 నిజం చెపుతా%శీ% న్యూస్

తిరుమలగిరి: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఆగస్టు 26,27,28 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నాయని ఈ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలనితెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. శుక్రవారం తిరుమలగిరి పట్టణ కేంద్రంలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం తిరుమలగిరి మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబాలను ఆదుకోవడం కోసం అధికారంలోకి వచ్చిన వెంటనే సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్న నేటికీ ఎన్నికల వాగ్దానం అమలుకు నోచుకోలేదని ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇల్లు లేని వ్యవసాయ కార్మిక పేదలందరికీ ఇంటి స్థలము ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాడని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములలో ఇంటి స్థలములేని లక్షలాది మంది పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే గుడిసెలు తొలగించి వారిపైన తప్పుడు కేసులు పెట్టి జైల్లో వెస్తున్నారని ఆ విధానాన్ని వెంటనే విడనాడి అర్హత కలిగిన పేదలందరికీ పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని అలాగే పేదలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. 2012 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల వేతనాలు పెంచడం కోసం కనీస వేతన జీవోను తీసుకురావడం జరిగిందని,రెండు సంవత్సరాలకు ఒకసారి వేతన జీవోను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీల వేతనాలు పెంచడం కోసం వచ్చిన జీవోను కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలమంతా సవరించలేదని వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిన కేసీఆర్ కు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని, గుర్తు చేశారు .కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వేతన జీవోను సవరించి రోజు కూలి 600 రూపాయలు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి మాటలు నమ్మి వ్యవసాయ పేదలంతా కాంగ్రెస్ కు ఓటు వేశారని కానీ నేటికీ ఆ జీవోను సవరించలేదుఅన్నారు. కొత్త జీవోను తీసుకువచ్చి వెంటనే కొత్త వేతన జీవోను అమలు చేయాలని కోరారు.గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఆర్థికంగా అభివృద్ధి కావడానికి వేతనాలు పెంచాలని రెవెన్యూ అధికారుల ద్వారా గ్రామసభలు నిర్వహించి కూలీలకు న్యాయం చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ కార్మిక రంగానికి సంబంధించిన నిధులు పెంచడంలో ఉపాధి హామీ చట్టానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు 15 శాతం కేటాయించాల్సి ఉండగా , నూటికి డెబ్బై శాతం ఉన్న ఆ రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వం పెత్తందారులకు కాంట్రాక్టర్లకు బడ్జెట్లో పెద్దపీట వేసి దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న వ్యవసాయ కార్మిక రంగాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా విస్మరించడం జరిగిందని, ఉపాధి హామీ చట్టానికి రెండున్నర లక్షల కోట్లు కేటాయించాల్సి ఉండగా నామమాత్రం కేటాయింపులతో చేతులు దులుపుకున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై దేశవ్యాప్త ఉద్యమాలకు వ్యవసాయ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు గ్రామీణ పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించటానికి వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న కార్యకర్తలకు, మరింత అవగాహన పెంచడం కోసం ఈనెల 26, 27,28 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతుల్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడవెల్లి ఉప్పలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వనం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణి.




దిర్శించర్ల ప్రాథమిక పాఠశాల లో.

నేరేడుచర్ల 23(నిజం చెపుతాం న్యూస్):

దిర్శించర్ల ప్రాథమిక పాఠశాల నందు లయన్స్ క్లబ్ అఫ్ నేరేడుచర్ల ద్వారా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిల్, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది బిఆర్ యస్ పార్టీ నాయకులు రాపోలు నవీన్ కుమార్ ద్వారా సుమారుగా 60 మంది విద్యార్థినీ విద్యార్థులకు అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి మాట్లాడుతూ బాలల చేతిలోనే ఈ దేశ భవిష్యత్తు ఉందని... వారిని కంటికి రెప్పల్లా కాపాడాలని సూచించారు. బాలలు విద్యపై అధిక శ్రద్ధ చూపాలని కోరారు.ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందని కానీ వారికి కావాల్సిన అవసరాలు తిరిస్తే చదువు లో అద్భుతాలు చేసి చూపిస్తారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి గారు క్లబ్ సెక్రటరీ గుండ్రెడ్డి సైదిరెడ్డి లయన్స్ క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్ కర్రీ సతీష్ రెడ్డి తక్కెళ్ళ నాగార్జున ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు పై ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టించిన ఘనత ...కిషోర్



9 సంవత్సరాల పాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులు, కేసు లే... నీ చరిత్ర.

కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న మాదిగ

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 23 నిజం చెపుతాం

బిఆర్ఎస్ 9సంవత్సరాల పాలనలో నియోజకవర్గంలో దళిత బంధు పథకం పై ప్రశ్నించిన దళితులని కొట్టి కేసులు పెట్టిన చరిత్ర గాదరి కిషోర్ దేనని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా 6 గ్యారెంటీలను అమలు చేసిన విధానాన్ని జీర్ణించుకోలేని ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ నిన్న తిరుమలగిరి కేంద్రంగా ధర్నా నిర్వహించారు సిగ్గుచేటు స్వయంగా రైతుల ఖాతాల్లో 2 లక్షల రుణమాఫీ ఒకేసారి అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని తప్పుపట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అదేవిధంగా మంత్రివర్గం అనేక కష్టనష్టాలను ఓర్చుకొనిరైతు కలలో సుఖాన్ని నింపడం కోసం సుమారు 31 వేల కోట్ల నిధులతో రుణమాఫీ జరుగుతుంటే, అహర్నిశలు కష్టపడ్డ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపకపోగాఇంగిత జ్ఞానం లేని ప్రతిపక్షాలకు నిన్న జరిగిన సంఘటన తగిన గుణపాఠం ఇప్పటికైనా ప్రతిపక్షాల బుద్ధి మారాలని ప్రభుత్వానికి సహకరించే విధంగా వాళ్లకు జ్ఞానం కల్పించాలని యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని వేడుకుంటున్నాం. ఎవరైతే రైతులకు ఇంకా రైతు రుణమాఫీ కాలేదు వారు వెంటనే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి దానికి వ్యవసాయ శాఖ మంత్రి రాని వారికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు గత పది సంవత్సరాలు కాలంలో రెండు పర్యాయల్లో ఒకసారి కూడా పూర్తిగా లక్ష రూపాయల రుణమాఫీ చేయని గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏమనాలి. హామీల విషయంలో ప్రజా ప్రభుత్వము ప్రతి అంశాన్ని కులంకషంగా అమలు చేయడంలో సిద్ధంగా ఉంది ప్రతిపక్షాలు ప్రజలకు మంచి జరిగే విధంగా నడుచుకోవాలి రైతుల లేనిపోని అపోహలు అపనమ్మకాలను కల్పించదు మరి ముఖ్యంగా తుంగతుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మందుల సామేలు తుంగతుర్తి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేయడానికి రాష్ట్ర మంత్రులను మరి ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పర్యాయాలు కలిసి ఈ ప్రాంత సమస్యలను నిరంతరం తెలియజేస్తూ నియోజకవర్గ అభివృద్ధిలో కంకణ బద్ధులై ఉన్నారు గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా పనిచేసిన గాదరి కిషోర్ నీవు చేసిన అభివృద్ధి ఏది? దళిత బంధు విషయంలో అవినీతి ప్రశ్నించిన దళిత కుటుంబీకులను కొట్టించడం తప్ప నీవు నియోజకవర్గానికి చేసింది ఏం లేదని ఎద్దేవా చేశారు. రుణమాఫీ జరగని రైతుల లిస్టు తక్షణమే బ్యాంకు అధికారులు సమీకరించి, యుద్ధ ప్రాతిపదికపై జిల్లా ,రాష్ట్ర అధికారులకు పంపించి, మిగిలిన రైతుల రుణమాఫీ జరిగే విధంగా కృషి చేయాలని కోరారు...

# మాజీ జడ్పీటిసి కొణతం ఉమా శ్రీనివాస్ రెడ్డి కుమారుడు వివాహానికి హాజరైన గుజ్జాదీపిక యుగంధర్ రావు

హైదరాబాద్ ప్రతినిధి ఆగస్టు 23 నిజం చెపుతాం

హైదరాబాద్ పట్టణంలోని చందానగర్ శ్వేతా గార్డెన్ నందు అనంతగిరి మాజీ జెడ్పిటిసి కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి కుమారుడి వివాహానికి వచ్చి వధూవరులను ఆశీర్వదించిన సూర్యాపేట మాజీ జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు .

# ఎల్ల బోయిన బిక్షం కుమార్తె వివాహానికి హాజరైన.. సంకినేని

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 23 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల బిజెపి నాయకులు ఎల్లబోయిన బిక్షం కుమార్తె వివాహ మహోత్సవం సిరి ఫంక్షన్ హాల్లో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దీనితో బిజెపి మండల నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబ, మండల పార్టీ అధ్యక్షులు గాజుల మహేందర్, వడ్లకొండ శ్రీను, రఫిక్, సీనియర్ పాత్రికేయులు సూర్య ప్రకాష్, ఓరిగంటి శ్రీనివాస్, ఎల్లబోయిన రాజు, ఎండి మాజీద్, అండెం సైదులు, తునికి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర డిజిపిని కలిసిన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు పార్టీ సీనియర్ నాయకులు



సూర్యాపేట జిల్లా తిరుమలగిరి ఆగస్టు 23 నిజం చెపుతా%శీ% న్యూస్

నిన్న తిరుమలగిరిలో కాంగ్రెస్ గుండాల బిఆర్ఎస్ పార్టీ ధర్నా శిబిరంపై చేసిన దాడి పైన పిర్యాదురాష్ట్రంలో బాంబుల సంస్కృతి తిరిగి తీసుకువస్తున్నారన్న నాయకులు

పోలీసుల స్వయంగా ధర్నా శిబిరం పైన దాడి చేయడం టెంట్ పీకి వేయడం వంటి కార్యక్రమాల పైన అభ్యంతరం రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతల పైన ఫిర్యాదు

రాష్ట్రంలో రుణమాఫీ జరిగిన తీరు పైన ముఖ్యమంత్రి సొంత ఊరు కొండారెడ్డి పల్లికి పోయిన ఇద్దరూ మహిళా జర్నలిస్టుల పైన, ఇతర జర్నలిస్టుల పైన దాడి చేసిన తీరుపైన ఫిర్యాదురాష్ట్రవ్యాప్తంగా కొంతకాలంగా పోలీసులు అత్యుత్సాహంతో ప్రవర్తిస్తున్న తీరుపైన ఫిర్యాదు రాజకీయ ప్రమేయం జోక్యం వలన ప్రతిపక్ష నాయకుల పైన పోలీసులు పెడుతున్న అక్రమ కేసులు, చేస్తున్నా హింస పైన ఫిర్యాదు కొండా సురేఖ పుట్టినరోజు వేడుకల్లో పోలీస్ అధికారులు పాల్గొనడం గుర్తుచేసిన నేతలు

# పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి




సూర్యాపేట జిల్లా కేంద్రంలో కదం తొక్కిన విద్యార్థి లోకం..

పుల్లూరి సింహాద్రి పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు

పిడమర్తి భరత్ పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి

సూర్యాపేట ఆగస్టు 23 నిజం చెపుతా%శీ% న్యూస్

విద్యారంగ సమ స్యలు పరిష్కరించాలని కోరుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 100 ఫీట్ల రోడ్డు నుండి గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ మాట్లాడు తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇప్పటికీ విద్యాశాఖకు మంత్రిని కూడా కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. అదే విధంగా పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు దీయింబర్స్మెంట్ సుమారు రూ.8300 కోట్లు బకాయిలు గా ఉన్నాయని ఆరోపించారు. దీనివల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ లో విద్యకు తగినన్ని నిధులు కేటాయించకపో వడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకాన్ని ఏర్పాటు చేయాలి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, మహిళా డిగ్రీ,యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలి, అని విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఉన్న స్కాలర్షిప్. ఫీజు రీ యింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు కాలేజీ విద్యార్థులు, మమత, సంధ్య, నవ్య, శైలజ, వనజ, శివ, సందీప్,మహేష్,నవీను,వినయ్, వేణు,సాయిరాం, ఉదయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన... సదస్సు

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 23 నిజం చెప్పుతాం


వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి అర్వపల్లి మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో సామజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వర్ష కాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా, బోధ వ్యాధి, మెదడు వాపు వ్యాధి, వ్యాధి గ్రస్తుల నుండి ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చేస్తాయని,



ముఖ్యంగా ఈ వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన , టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా, కామెర్లు సంభవించే అస్కారం ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని అవగాహణ నిర్వహించడం జరిగింది.

కార్యక్రమంలో మేనేజర్ వేణుగోపాలరావు , ప్రధానోపాధ్యాయుడు వీరాచారి, మహేష్,ఆశ కార్యకర్తలు, అరుణ, స్వరూప, ఉపాద్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలి



హుజూర్నగర్ ఆగస్టు 23 (నిజం చెపుతాం)

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నాగారపు పాండు,తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డిలు డిమాండ్ చేశారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,అధికారులకు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఈ నెల 15న రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈవిషయంలో రేషన్ కార్డు నిబంధన లక్షలకు పైన ఉంటే మాఫీ కాదని,పేర్లు తప్పులు ఉన్నాయని రకరకాల కారణాలతో వేలాది మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రుణమాఫీ కాక,కొత్త రుణాలు ఇవ్వక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వ్యవసాయ సీజన్ మొదలైన రైతుబంధు విడుదల చేయలేదని రైతులు తమ వద్ద వాపోతున్నారన్నారు.ప్రభుత్వం రైతుల బాధలను గుర్తించి రుణము తీసుకున్న రైతు ఎవరైనా ఏ పేరు మీద రుణం తీసుకున్నారో ఆపేరు మీదే ఎటువంటి షరతులు లేకుండా రుణాలు మాకు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కవులు రైతుల రాష్ట్ర కమిటీ సభ్యులు దుర్గి బ్రహ్మం, ప్రజాసంఘాల నాయకులు వట్టెపు సైదులు,భూక్య పాండు నాయక్, మాలోత్ బాలునాయక్, రేపాకుల మురళి,పాశం వెంకటనారాయణ, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి,చిన్నం వీరమల్లు,రేపాకుల వెంకన్న,గణపవరపు శ్రీనివాస్,గుండు సైదులు,మాధవరావు,పంగా వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి మండల అభివృద్ధికి నిధులు కేటాయించిన మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారికి మరియు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు



అనంతగిరి,ఆగస్టు 23(నిజం చెపుతాం న్యూస్)

అనంతగిరి మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ

ప్రియతమా నాయకురాలు పద్మావతి రెడ్డి గారు గౌరవ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి గారు అనంతగిరి మండలానికి రెండు కోట్ల 16 లక్షల రూపాయలతో 6 నూతన గ్రామపంచాయతీ భవనాలు అదేవిధంగా 8 అంగన్వాడీ కేంద్రాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా గతంలో నూతనంగా ఏర్పడిన ఈ అనంతగిరి మండలానికి ప్రభుత్వ భవనాలు నిర్మించడానికి నిధులు అదేవిధంగా నూతన రోడ్లు మంజూరు చేసి మండల అభివృద్ధికై కృషి చేస్తూ మరొకసారి ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినందుకు మండల కాంగ్రెస్ పార్టీ తరఫున మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారికి శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి గారికి మండల పార్టీ తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి మండల సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి దేగ కొండయ్య వెంపటి వెంకటేశ్వర్లు, మరియు ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు మండల ఉపాధ్యక్షులు ధరావత్ కృష్ణ నాయక్ ,చిలకమూడి శ్రీను ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి, అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగుల్ మీరా, మీడియా కమ్యూనికేషన్ స్టేట్ కోఆర్డినేటర్ నెల్లూరి వినయ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ దస్తగిరి ,పాలారం గ్రామ శాఖ రామకోటయ్య, బొజ్జగూడెం తండా గ్రామ శాఖ ధారావత్ సైదులు, కొత్తగూడెం గ్రామ శాఖ భూక్య బాబురావు, పాలారం తండ గ్రామ శాఖ హటియా నాయక్, వాయిలసింగారం గ్రామ శాఖ కంటూ వేణు, ఖానాపురం గ్రామ శాఖ కనగాల వీరయ్య, ఖానాపురం మాజీ సర్పంచ్ గింజపల్లి రఘు ,సీనియర్ నాయకులు హనుమంతు వెంకటేశ్వర్లు, గొండ్రియాల ఉమామహేశ్వర దేవాలయ చైర్మన్ ఏటుకూరి రమేష్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు మాగి నరేష్, మండల కార్యదర్శి గద్దె రామారావు, మండల కార్యదర్శి పరశురాం, సిరాజ్ ,వీరు గౌడ్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## అనంత గ్రామ సభల్లో ఎమ్మెల్యే దగ్గుబాటి




అనంతపురం టౌన్ ప్రతినిధి ఆగష్టు 24 (నిజం చిప్పుదాం ) :

అనంతపురం రూరల్ గ్రామపంచాయతీ కార్యక్రమంలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం అక్కడున్న స్థానికుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జనసేన నేత టి. సి వరుణ్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అనంతలో టమోటా రైతన్నల ఆవేదన...



నిజం చెబుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగష్టు 24 :

రైతుల కష్టపడి పండించిన టమోటా నెలపాలవతోంది. మార్కెట్లో గిట్టుబాటు ధర లేకపోవడంతో రోడ్డు పక్కనే పారబోస్తున్నారు. అనంతపురం మార్కెట్లో నాలుగు రోజులుగా టన్నుల కొద్ది టమాటాలు నో సేల్ కింద పడిపోతుంది. మరికొందరు రోడ్డు పక్కన పారబోస్తున్నారు. 65 టన్నుల టమోటా నో సెల్ కింద రోడ్డుపాలైనట్లు తెలుస్తోంది. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఉమ్మడి అనంత జిల్లా పల్లె ప్రగతికి రూ 37.96 కోట్లు




నిజం చెబుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగష్టు 24

నిధులు లేక నిరసించి పోయిన గ్రామాలకు 15 వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా అనంతపురంకి రూ 20 కోట్లు, శ్రీ సత్య సాయికి రూ 17.96 ప్రభుత్వము విడుదల చేసింది. వారం రోజుల్లో పంచాయతీ ఖాతాలకు జమవుతాయని అధికారులు పేర్కొన్నారు. ఈ నిధుల ద్వారా పంచాయతీలో కనీస వసతులు మెరుగుపరుచుకునేందుకు అవకాశం ఉంటుంది.

## ప్రభుత్వం తక్షణమే అనంత జిల్లా రైతుల్ని ఆదుకోవాలి : సిపిఐ జగదీష్




అనంతపురం టౌన్ ప్రతినిధి ఆగష్టు 24 ( నిజం చెబుదాం):

అనంతపురం నగరంలోని స్థానిక సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.జగదీష్ జిల్లా రైతాంగ సమస్యలపై వివరించారు. కరువుతో సకాలంలో వర్షాలు లేక నష్టపోయిన జిల్లా రైతులను కూటమి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి నారాయణస్వామి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం...






ఎర్రగొండపాలెం (నిజం చెబుదాం ప్రతినిధి త్రిపురాంతకం మండలం దుపాడు గ్రామం మంలో ఈరోజు 23/08/2024న ఉదయం గ్రామ సర్పంచ్ అనూష గారి అధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆళ్ళ నాసర్ రెడ్డి గారు టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి,జిల్లా మరియు మండల అధికారులు మరియు వెటర్నరీ డాక్టర్ గారు, సచివాలయం సిబ్బంది, ఆశ కార్యకర్తలతో నిర్వహించడం జరిగింది. పంచాయత్ లోని గ్రామ ప్రజలతో పాల్గొని ఉపాధి పనుల గురించి మరియు పశువుల పాకలు మరియు గ్రామ అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి హోసనాపురం, దీవేపల్లి గ్రామాల నుండి ప్రజలు పాల్గొన్నారు%ౌ

%అనంతరం గ్రామస్తుల నుండి సర్పంచ్ అనూష గారు వినతులను స్వీకరించారు. ఉపాది హామీ పనులు సోమవారం నుండి ప్రారంభించమని కోరారు.

## పరిటాల శ్రీరామ్ ని కలిసిన మడకశిర ఎమ్మెల్యే



అనంతపురం టౌన్ ప్రతినిధి ఆగష్టు 24 ( నిజం చెబుదాం ) :

ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ను మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కలిశారు. శ్రీరామ్ కు శాలువా కప్పి సన్మానించారు. శుక్రవారం అనంతపురంలోని పరిటాల శ్రీరామ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఎమ్మెల్యే రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు పలు రాజకీయ విషయాలపై చర్చించారు.

## అనంతపురం: డీఎస్సీ దరఖాస్తు గడువు పొడిగింపు




అనంతపురం టౌన్ ప్రతినిధి ఆగష్టు 24 ( నిజం చెబుదాం ) :

అనంతపురం జిల్లాలోని గిరిజన అభ్యర్థులకు నిర్వహించనున్న డీఎస్సీ ఉచిత కోచింగ్ కు దరఖాస్తులు గడువు ఈనెల 31 వరకు పొడిగించినట్లు సంక్షేమక అధికారి రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్టి అభ్యర్థులు డిగ్రీ, బిఈడి, ఈ ఈ డి, టెట్ పరీక్ష వయసు, మెరిట్ ఆధారంగా దరఖాస్తులు స్వీకరించబడడం జరుగుతుందన్నారు. అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తులను ఈనెల 31 లోపు అనంతపురంలోని గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలో అందజేయగలరు.

## డిగ్రీ నాల్గవ సెమిస్టరులో మోడరన్ విద్యార్థుల జయభేరి



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)ఆగష్టు 23..నిజం చెపుతాం న్యూస్....

శుక్రవారం ప్రకటించిన ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ నాల్గవ సెమిస్టరు డిగ్రీ ఫలితాల్లో లయిన్ జి.వి.రావు మోడరన్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ పాయింట్స్ సాధించి జయభేరి మ్రోగించారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్ జి.వి. రావు మాట్లాడుతూ... బీఎస్సీ విభాగంలో 20 మంది విద్యార్థులు 9.0 నుండి 9.5 మధ్య జిపిఎ పాయింట్స్ సాధించి మరోసారి పట్టణంలో అగ్రగ్రామిగా నిలవడం ఆనందదాయకం అన్నారు.

డిగ్రీ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తమ సంస్థ రూపొందించుకున్న పటిష్ట అకాడమిక్ ప్లాన్,విద్యార్థులకు అవగాహనతో కూడిన బోధన వల్ల ఈ విజయం దక్కిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ జిపిఎ పాయింట్స్ సాధించిన ఎన్. అనురాధ, పి.అనూష,సి.హెచ్.అంజలి దేవి,ఎస్.జయచంద్రిక,ఎం.శృతి,ఎస్.దేవిచంద్రిక, వి.సౌజన్య తదితరులను అధినేత జి.వి.రావు, ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు,అకడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి,మోడరన్ డిగ్రీ కాలేజీ సిబ్బంది అభినందించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మృతుడి కుటుంబానికి ఎల్.ఎన్ రెడ్డి భరోసా, 5000/- వేల రూపాయల ఆర్థిక సహాయం





కల్వకుర్తి కడ్తాల్ ఆగస్ట్ 23 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ గ్రామానికి చెందిన సిద్దిగారి జంగయ్య అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు నర్సింహ్మ రెడ్డి కడ్తాల్ గ్రామంలో జంగయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సాయం అందించి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపారు. బాధిత కుటుంబానికి నేనున్నానని, ప్రభుత్వం ద్వారా అందే రైతుభీమా తొందరగా అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పదవులు ఉన్న లేకున్నా ప్రజాసంక్షేమే తమ ధ్యేయమని, ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్ అలీ,మాజీ వార్డు సభ్యులు గురిగళ్ళ జంగమ్మ, రామచంద్రయ్య, సిద్దిగారి, వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బృందావన్ క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి




సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 23(నిజం చెవుతాం)నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని ఆక్సిజన్ పార్కులో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా కృప మహిళా సంఘం ఆధ్వర్యంలో బృందావన్ క్యాంటీన్ ఆక్సిజన్ పార్కులో ప్రారంభించిన డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ శాసనసభ్యులు వారి వెంట మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్ , మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ సెట్కార్ , వైస్ చైర్మన్ దారం శంకర్ సేటు ,కౌన్సిలర్లు రామకృష్ణ, నర్సింలు హనుమ%శీ%డ్లు, సయ్యద్,వివేకానంద , శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ నియంత్రణ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సంజీవరెడ్డి నారాయణఖేడ్ శాసనసభ్యులు




సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 23(నిజం చెపుతాం) నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి డ్రగ్స్ నియంత్రణ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సమాజంలో చాలా మంది డ్రగ్స్ కు బానిసలై తన జీవితాలను పాడు చేసుకుంటున్నారు అందుకుగాను తెలంగాణ ప్రభుత్వం ఇట్టి విషయాన్ని గమనించి డ్రగ్స్ అనే పదం మన తెలంగాణలో వినపడకుండా చేయాలనేది తెలంగాణ ప్రభుత్వం మా ముఖ్యమంత్రి గారి ముఖ్య ఉద్దేశం అందుకుగాను డ్రగ్స్ ని ఎవ్వరు అలవాటు పడద్దు బానిసలుగా మరరాదు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పాడి పశువులపై ఏపిఎం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




దేవరకద్ర కొత్తకోట ఆగస్టు 23 (నిజం న్యూస్): తక్కువ పశువులతో ఎక్కువ పాల దిగుబడి సాధించుటకు స్వయం సహాయక సంఘం సభ్యులు మేలు జాతి పాడి పశువుల పెంపకం చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా పాడి పశువులు, పౌల్ట్రీ యూనిట్స్ పై లబ్ధిదారులకు ఏపీఎం అవగాహన కల్పించడం జరిగింది. శుక్రవారం మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో లబ్ధిదా రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు మాట్లాడుతూ పశువుల ఆరోగ్య సంరక్షణ అందించడంలో జంతువుల విభాగం ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. పశువుల సంపద గ్రామీణ ఆర్థిక వ్యవస్థ యొక్క వెన్నెముకగా పేర్కొన్నారు. ఆగస్టు నుండి డిసెంబర్ నెల వరకు పాడి పశువులు కొనుగోలుకు అనుకూలమైన సమయం కావున రైతులు పాడి పశువులను కొనుగోలు చేయవచ్చన్నారు. సంకరజాతి ఆవు రోజుకు పది నుండి 20 లీటర్ల పాలు ఇస్తుందని, ఇతర రాష్ట్రాలు నుండి ఇళ్లకు తీసుకొచ్చిన పాడి పశువులు అలవాటు పడాలంటే కొద్ది ఆర్పుతో మచ్చిక చేసుకోవాలన్నారు. అయితే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం శ్రీనిధి ద్వారా మహిళలు పాడిపశులు కొనుగోలు చేసి అధిక లాభాలు పొందే విధంగా అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజశేఖర్ రెడ్డి , జిల్లా పాడి పశువుల అధికారులు మండల సమైక్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఎల్.ఎ బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి నూతన అధ్యక్షుడు జట్టా కిషోర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 23,( నిజం న్యూస్) ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా జెట్ట కిషోర్ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి ని మర్యదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ మాజీ అధ్యక్షులు భాషపల్లి నిరంజన్ చారి, ఏమండ్ల రామ్ రెడ్డి సీనియర్ నాయకులు సుక్క కిరణ్, చింతల నరసింహా రెడ్డి, అలెగ్జాండర్, గొరిగె ఐలేష్, శ్రీనివాస్ చారి, బద్దం జ్ఞానేశ్వర్ గౌడ్, సురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బూత్కూరి రాము, బోరంపేట రాము, ఆనంద్, అనిల్ రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ శాసనసభ్యులు




సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 23(నిజం చెపుతాం) నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల పరిధిలోని మార్డి గ్రామం లో గల జిల్ల పరిషత్ హైస్కూల్ పాఠశాలలో నిర్వహించినటువంటి ఎస్ జి ఎఫ్ఐ 68వ మండల స్థాయి క్రీడోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ శాసనసభ్యులు అనంతరం విద్యార్థులు ఆడిన ఆటలను ఎమ్మెల్యే వీక్షించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశంలో క్రీడారంగం కూడా ఎంతో అభివృద్ధి చెందుతున్న రంగం కావున కొద్దిసేపు విద్యతోపాటు క్రీడా కార్యక్రమాలలో కూడా పాల్గొనాలి అలాగే ప్రతిరోజు విద్యార్థులకు ఒక పీరియడ్ సమయం కూడా క్రీడల కోసం కేటాయించాలి అని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండు లక్ష్మణ్ , నరసింహారెడ్డి , మాజీ సి డి సి చైర్మన్ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# నెత్తురోడుతున్న మారపాక బ్రిడ్జి రోడ్‌ను మరమత్తులు చేయండి

**- పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు వినతి పత్రం అందజేసిన భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్:**



వేములవాడ, ఆగస్ట్ 23, (నిజం చెపుతాం బ్రిడ్జికి ఇరు వైపుల ఉన్న గుంతలను పూడ్చాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులకు భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్ వినతి పత్రం అందేశారు. ఈ సందర్భంగా తను మాట్లడుతూ, మారుపాక, సుద్దాల వెళ్లే రహదారి మధ్యలో మారపాక ఊరు చివరన కల్వర్టు పైన గత కొన్ని సంవత్సరాల క్రితం 80 లక్షల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టినారు, అలగే బ్రిడ్జికి ఇరు వైపులా రోడ్డును మట్టితో నిర్మించడం వలన అది కొన్ని రోజులకే వర్షాలకు కృంగి గుంతలుగా ఏర్పడి వాహన దారుల ప్రమాదాలకు కారణం అవుతుంది, దీనిపై చాలా సార్లు అధికారులకు విన్నవించిన, అనేక వార్తా కథనాలు వచ్చిన ఇంత వరకు అధికారులు కావచ్చు, నిర్మాణ కాంట్రాక్టర్ కావచ్చు పట్టించుకోక పోవటం చాలా బాధాకరం, ఆ యొక్క గుంతల వలన వాహన దారులు యాక్సిడెంట్ కు గురి కావడం, లేదా వాహనాలు దెబ్బతినడం వంటివి జరిగి, వాహన దారులకు భారీ మొత్తంలో నష్టంకి గురి కావాల్సిన పరిస్తితి ఏర్పడుతుంది, ఇప్పటి కైనా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు ఆ యొక్క బ్రిడ్జికి ఇరు వైపులా రోడ్డును గుంతలు లేకుండా నిర్మించి వాహన దారులు నష్ట పోకుండా చూడాలని డిమాండు చేశారు. లేని పక్షంలో రెండు గ్రామాల ప్రజలతో నంది కమాన్ చౌరస్తాలో నిరసన కార్యక్రమానికి స్వీకారం చుడుతం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జింక శ్రీధర్,ప్ర శాంత్, అరుణ్, మధు ప్రణయ్, కార్తీక్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం అందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**- కంపెనీ అధికారులకు లేఖ రాసిన ప్రభుత్వ విప్:**

**- మహేష్ తిరుగు ప్రయాణానికి తగిన ఏర్పాటు చేస్తున్నామని వెల్లడిబీ**



AADI SRINIVAS, MLA., Vemulawada Assembly - 28, Government Whip, Telangana Legislative Assembly, Telangana State

Assembly Old Building, Public Gardens, Nampally, Hyderabad, Telangana State.

Letter.No.908/GW/AS/CAMP/2024 Dt: 23-08-2024

To,
Nesma & Partner

Subject: Release of Passport and Immediate Repatriation of Mr. Mahesh Chimala

Sir,

I am writing to you on behalf of Mr. Mahesh Chimala, an employee of Nesma & Partner, Dammam, Saudi Arabia. I am Aadi Srinivas, a government whip in Telangana, India, and I am also the MLA of Vemulawada.

I am writing to request your immediate attention to a tragic event that has befallen Mr. Chimala's family. His wife, Mrs. Santoshi Chimala, has unfortunately passed away due to an accidentally fell in well. Given the urgency of the situation, it is imperative that Mr. Chimala be granted immediate permission to return to India to attend to the funeral arrangements and support his two young children.

I kindly request that you release Mr. Chimala's passport as soon as possible and make the necessary arrangements for his repatriation to India.

Please find the following details for your reference:

- Name: Mahesh Chimala
- Passport No: S7794383
- Aadhar No: 8756 0946 6856

Yours Sincerely,
(AADI SRINIVAS)

Upgrade to a smarter Gmail
Secure, fast and organised email
OPEN

Primary

Fadhl Al Seehati
Faisal Almarshad

Date: 23 August 2024, 12:45

This message has been modified to fit your screen. Tap here to show original.

Classification | Internal

Dear Aadi,

I feel sorry for the loss of Mahesh Chimala's wife. I have already arranged the necessary documents for him to travel today. The visa has already been issued, and I will personally assist him in obtaining his passport and ensure that he reaches Dammam Airport directly today.

This mail is classified as 'Internal' by Google Workspace on August 23, 2024 at 10:15:13.

Best Regards,
Michel Lumpas



రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 23, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా ముష్టిపల్లి గ్రామానికి చెందిన చీమల సంతోషి వ్యవసాయ పనులను ముగించుకొని ఇంటికి తిరుగు ప్రయాణం అయ్యే క్రమంలో ప్రమాదవ శాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందగా, సంతోషి భర్త చీమల మహేష్ నెల రోజుల క్రితం బ్రతుకు దేరువు నిమిత్తం సౌదీ అరేబియాకు వెళ్లి దమంలోని నెస్మా %ఉ% పార్టనర్ కంపెనీలో పని చేస్తున్నాడు. సంతోషి మృతి చెందడంతో చీమల మహేష్ ను భారతదేశానికి త్వరగా తీసుకు రావాల్సిందిగా మహేష్ బంధువులు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ని సంప్రదించగా, తక్షణమే స్పందించిన ప్రభుత్వ విప్ చీమల మహేష్ ను త్వరగా స్వదేశానికి పంపించాల్సిందిగా కోరుతూ సౌదీ అరేబియా దమంలోని నెస్మా %ఉ% పార్టనర్ కంపెనీ వారికి లేఖ రాసి అధికారులతో మాట్లాడడం జరిగింది. వెంటనే కంపెనీ వారు స్పందించి చీమల మహేష్ భార్య మృతికి సంతాపం తెలియ జేస్తూ అతన్ని భారతదేశానికి పంపించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, శుక్రవారం రోజున స్వదేశానికి పంపిస్తు న్నట్లు పేర్కొన్నారు. కాగా ఆపదలో ఉన్నామని తెలిసిన వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ధాన్యవాదాలు తెలిపారు.

# బిఆర్ఎస్ మాటలు నమ్మి రైతులు మోస పోవద్దు

**- బిఆర్ఎస్ నాయకులు రోడ్ల మీదకి ఎక్కి ధర్నా చేయడం విడ్డూరంగా ఉంది:**

**- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్:**




వేములవాడ,ఆగస్టు 23,(నిజం చెపుతాం)వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ నివాసంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ మాటలు నమ్మి రైతులు మోస పోవద్దని అన్నారు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గత పది సంవత్సరాలలో కనీసం లక్ష రూపాయల రుణ మాఫీ చేయలేదని, రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ను విమర్శించడం సిగ్గుచేటు అని, రైతుల కోసం ధర్నా చేస్తున్నామని ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప రైతుల కోసం నిజాయితీగా కొట్లాడడం లేదనని, ఆగస్టు 31 వరకు రైతులకు ఏదైనా తప్పులు ఉంటే సరిదిద్దు కోవచ్చని సమయం ఇచ్చినప్పటికీ గడువు దాటక ముందే బిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్ల మీదకి ఎక్కి ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని, రుణమాఫీ కానీ రైతులు అధైర్య పడవద్దని రైతుల వెంట కాంగ్రెస్ పార్టీ ఉంటుందని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పార్టీ.. రైతు సంక్షేమం కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమరయ్య, కనికరపు రాకేష్, ముప్పిడి శ్రీధర్, భాషకి రవీందర్, పాత సత్యలక్ష్మి, అన్నారం శ్రీనివాస్, గూడూరు మధు, అరుణ్ తేజ చారి, సూగురి నాగభూషణం, నాగుల రవీందర్, ఆడగట్ల అనిత, కొక్కుల బాలకృష్ణ, వస్తాదు కృష్ణ, అక్కనపెల్లి నరేష్, అంబాటి చందు, సాబీర్, కోలాకాని రాజు, గుర్రం తిరుపతి, పల్లపు రాజేందర్, గోలీ తిరుపతి, పోతుగంటి వెంకన్న, చేకుర్తి రమేష్, కుమ్మరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 ( నిజం న్యూస్)ప్రభుత్వ నిబంధన ప్రకారమే ఎల్ఆర్ఎస్ ( లే అవుట్ రెగులలైజేషన్ స్కీం) దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం శివారులో గల 374, 375 సర్వే నంబర్ల లో ఓ యజమాని తన ప్లాట్ రెగ్యులరైజేషన్ కోసం ఆన్ లైన్ లో చేసుకున్న దరఖాస్తు ను ఆ స్థలం వద్ద ఎల్ ఆర్ ఎస్ యాప్ ద్వారా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సదరు యజమాని ప్లాట్ కు ప్రధాన రహదారికి ఎంత మేర విస్తీర్ణం ఉందని (టౌన్ ప్లానింగ్) పట్టణ ప్రణాళిక అధికారి కిరణ్ కొలతలు చేయించి కలెక్టర్ కు చూపించారు. ప్లాట్ రెగ్యులరైజేషన్ దరఖాస్తును యాప్ ద్వారా ఎలా పరిష్కరిస్తారని విషయాన్ని కలెక్టర్ కు ఫోన్ ద్వారా చూపించారు. రెగ్యులరైజేషన్ కోసం యాప్ లో ఉన్న ఎంపికలను ఒక్కొక్కటిగా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్లాట్ రెగ్యులరైజేషన్ విషయంలో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారుల నివేదికలను తీసుకోవాలని జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారికి ఆమె సూచించారు. మూడు శాఖల అధికారులు సమన్వయంతో ప్లాట్ రెగ్యులరైజేషన్ దరఖాస్తు కు పరిష్కారం చూపాలని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే నిలిపి వేయాలని ఆమె తెలిపారు.

# కలుషిత నీరు చేరకుండా వాల్వులకు ప్రత్యేక రింగులు ఏర్పాటు



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 23(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో పైప్ లైన్ వాల్వులకు గత కొన్ని సంవత్సరాలుగా సరైన మరమ్మత్తులు చేయక పోవడంతో లీకేజీలు ఏర్పడి, నీరు కలుషితమయ్యే అవకాశం ఉంది. దీంతో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్ , మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ లు వాల్వులకు చుట్టూ మున్సిపల్ సిబ్బందితో గుంతలు తీయించి, రింగులను అమర్చి లీకేజీలు లేకుండా మరమ్మతులు చేసి, నీరు కలుషితం కాకుండా మున్సిపల్ సిబ్బందితో చర్యలు తీసుకున్నారు. దీంతో పలువురు కాలనీవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే చొరవతో సంపు వద్ద కరెంటు కష్టాలు తీరాయి



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 23(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో నీటి సంపు వద్ద కొన్ని సంవత్సరాలుగా ట్రాన్స్ ఫార్మర్ ఇబ్బందులతో బోరు మోటార్లు తరచూ చెడిపోతూ ఉన్నాయి. నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి విద్యుత్ శాఖ ఏడీ, ఏఈలకు సంపు వద్ద కరెంటు సమస్యలు పరిష్కరించాలని సూచించారు. దీంతో స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం సంపు వద్ద ట్రాన్స్ ఫార్మర్ వద్ద కరెంటు మరమ్మత్తులు చేశారు. ఈ కార్యక్రమాలను మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్ , మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ లు పర్యవేక్షించారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్టు, కామినేని హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం







కల్వకుర్తి తలకొండపల్లి ఆగస్ట్ 23 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ): తలకొండపల్లి మండలం పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని అనుభవజ్ఞులైన డా.అఖిల్, డా. అనిల్ మరియు కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం గట్టు ఇప్పలపల్లి గ్రామంలో బిపి షుగర్ టెస్టులు చేసి 416 మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మందులు పంపిణీ చేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ , గ్రామ మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య గౌడ సంఘం తాలూకా కన్వీనర్ అశోక్ గౌడ్, నూనె రాఘవేందర్, బొల్లి కృష్ణ, ఆంజనేయులు గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసయ్య, పాపి రెడ్డి, మండల్ కృష్ణయ్య, రేణు రెడ్డి, నాగరాజు, చెన్నయ్య, బుచ్చిబాబు, అంజయ్య, భాస్కర్, శ్రీశైలం, గ్రామ పెద్దలు యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులకు బేస్ లైన్ పరీక్షను నిర్వహించాలి

**- జిల్లా ఆకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్**

చెన్నరావుపేట రిపోర్టర్ ఆగష్టు 23(నిజం న్యూస్ ) చెన్నారావుపేట మండలం లోని పలు పాఠశాలలను జిల్లా ఆకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఉం(డ్రాతి సుజన్ తేజ ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈరోజు చెన్నారావుపేట హైస్కూల్, ప్రాథమిక పాఠశాల చెన్నారావుపేట,కేజీబీవీ పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ఖాదర్ పేట పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భనలో పాఠశాలలో ఉపాధ్యాయుల,విద్యార్థుల రిజిస్టర్ లను పరిశీలించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు బేస్ లైన్ పరీక్షను తప్పకుండా నిర్వహించి వారి అభ్యసన సామర్థ్యం లను పరిశీలించాలి. నవంబర్ లో ఎన్. సి.ఈ. ఆర్.టి.వారు నిర్వహించబోయే న్యాస్ పరీక్షకు 3వ,6వ ,9వ తరగతి విద్యార్థులను పరీక్షకు సంసిద్ధం చేయాలని తెలిపారు. అలాగే న్యాస్ పరీక్ష మాక్ టెస్ట్ ను మన రాష్ట్రంలో ఆగస్ట్ 31,సెప్టెంబర్30 మరియు నవంబర్ 8 న మూడు విడతల్లో నిర్వహించడం జరుగుతుంది. కావున విద్యార్థులను న్యాస్ పరీక్షకు సంసిద్ధం చేయాలని ఉపాధ్యాయులుకు తెలిపారు. విద్యార్థులు అందరికి చతుర్విధ ప్రక్రియలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. అలాగే ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పరిసరాలను,వంటగది ని క్షుణ్ణంగా పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులు కు వడ్డించాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో లెర్నింగ్ ఔట్ కమ్స్ పోస్టర్స్ ను తరగతి గదిలలో అందుబాటులో ఉంచాలి.ఎఫ్.ఎల్.ఎన్, ఎల్.ఐ. పి.ప్రోగ్రాం లను సక్సెస్ చేయాలనీ తెలిపారు. జిల్లా ఆకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఉం(డ్రాతి సుజన్ తేజ గారు కెజిబివి పాఠశాల విద్యార్థులు కు ఆత్మ విశ్వాసం ను పెంపొందించి లక్ష్యం దిశగా నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మనుపాటిపాపమ్మ,ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు జ్యోతి,ఇంద్రసేనరెడ్డి,కిషోర్, రజిని,అనుపమ,శ్రీనివాస రెడ్డి,సూరయ్య,వెంకటేశ్వర్లు,దేవిక, తేజస్విని మరియు సిఆర్పీ సంపత్,ఆఫీస్ సిబ్బంది క్రాంతి,రాజశేఖర్,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్ మాదక ద్రవ్యాలను నివారించాలి




గార్ల, ఆగస్టు 23, నిజం న్యూస్ : -ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు ఆగస్టు 22,23 జరుగుతున్నాయి. ఈ సందర్భంగా గార్ల మండల కేంద్రంలో పి.వై.ఎల్ ఆధ్వర్యంలో ఉదయం ఆరు గంటల నుండి ఏడు గంటల వరకు ప్రభాత బేరీ నిర్వహించారు. మహిళలపై దాడులు అరికట్టాలి, డ్రగ్స్, గంజాయి, మద్యపానం నిషేధించాలి, విద్యా, వైద్యం, ఉపాది అవకాశాలు కల్పించాలి అనే నినాదాలతో హెూరెత్తించారు. ఈసందర్భంగా పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ఇందూరు సాగర్, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు జి. సక్రు లు మాట్లాడుతూ, దేశంలో, రాష్ట్రంలో గంజాయి, మద్యపానం, మాదక ద్రవ్యాలను నివారించడంలో పూర్తిగా పాలకులు విఫలం అయ్యారనీ అన్నారు. రోజురోజుకూ యువత చెడు వ్యసనాలకు గురవుతున్నారని తెలిపారు. విచ్చలవిడిగా మద్యం అమ్మకాల మూలంగా ప్రతి వంద మంది యువతులలో యాభై శాతం తమ జీవిత భాగస్వాములను కోల్పోతున్నారని అన్నారు. చిన్న పిల్లల నుండి పండు ముదుసలి వరకు వేధింపులకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాలలో పి.వై.ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వనమాల సత్యం, సహాయ కార్యదర్శి పర్శిక రవి, కోశాధికారి దరవత్ రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు సామ పాపయ్య, బండమీద నర్సయ్య, ఆంజనేయులు, అనేక జిల్లాల మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని సకాలంలో కాపాడి న పోలీస్




రామగుండం ఆగస్టు 23, నిజం న్యూస్. రామగుండం పోలీస్ఈ కమీషనరేట్ మంచిర్యాల జోన్, మంచిర్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలో సాయంత్రం 5 గంటల సమయంలో వాటర్ ట్యాంక్ ఏరియా మంచిర్యాల కు చెందిన హరిదాస్ సాయికృష్ణ, 29 సంవత్సరాలు,అను వ్యక్తి ఏసీసీ ఏరియా సమీపంలో రైలు పట్టాలపై ఆత్మహత్యయత్నం చేసుకొనుటకు పడుకోనివున్నాడు. అను సమాచారం మంచిర్యాల బ్లూకొల్ట్ కానిస్టేబుల్స్ అయిన సత్యనారాయణ, రాజకుమార్ లకు డయల్ 100 కాల్ రాగా వెంటనే స్పందించిన బ్లూక్లోట్ కానిస్టేబుల్స్ సంఘటన స్థలానికి వెళ్లి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన వ్యక్తిని సకాలంలో కాపాడి, పోలీస్ స్టేషన్ కు తీసుకురాగా ఇన్స్పెక్టర్ ఆ వ్యక్తికి అతని కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ చేసి అతనిని ప్రభుత్వ ఆసుపత్రి నందు డీ-అడిక్షన్ సెంటర్ కు పంపనైనది. సకాలంలో స్పందించి ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడిన సదరు బ్లూకొల్ట్ కానిస్టేబుల్స్ లను అభినందించి వారికీ రివార్డ్ అందచేయడం జరిగినది.బన్సిలాల్ ఇన్స్పెక్టర్,మంచిర్యాల టౌన్ తెలిపారు.డి న పోలీస్

# దుర్గమ్మ జాతర అభివృద్ధి పనులు త్వరితగతిగా ..పూర్తి చేయాలి



రామగుండం ఆగస్టు 23, నిజం న్యూస్. రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ స్థానిక 28వ డివిజన్ లో, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రెల్లి కులస్తులు నిర్వహించేటువంటి దుర్గమ్మ జాతర అభివృద్ధికి సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను, ఎమ్మెల్యే ఆదేశించడం జరిగింది. వారి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ జాతర జరుగు స్థలాన్ని పరిశీలించి అభివృద్ధి పనులను పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుగేందర్, బొమ్మక రాజేష్ , తిప్పరపు శ్రీను, హనుమ సత్యనారాయణ, సింహాచలం,కీర్తి, నాగరాజు, మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఇన్వెస్టిగేషన్ పూర్తి ఆధారాలతో, పారదర్శకతతో చేసి నేరస్తులకు శిక్ష పడే విధంగా పనిచేయాలి






రామగుండం ఆగస్టు 23, నిజం న్యూస్. కన్విక్షన్ రేట్ పెంచాలి త్రీ లేయర్ పద్ధతి ద్వారా.. ఎన్ బీ డబ్ల్యూ , ఎస్ ఎగ్జిక్యూట్ చేయాలి. పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, ఐపిఎస్.రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని బెల్లంపల్లి సబ్ డివిజన్ సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో కమీషనరెట్ లో యు ఐ కేసులు, గ్రేవ్ యు ఐ లాంగ్ పెండింగ్లో కేసుల పరిష్కారం, ఎస్ సి/ఎస్ టీ యు ఐ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు,పో క్ సో కేసుల పరిష్కారం, ఎన్డీ పీ పీ ఎస్ యాక్ట్ కేసుల, పెండింగ్ కేసులపై రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.(ఐజి) సమీక్షా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీ పి మాట్లాడుతూ... అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు, పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు.ప్రతి సిడి ఫైల్ ను,అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని,పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని తెలిపారు.ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సీపీ అధికారులకు సూచించారు. ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని సూచించారు.ఎస్సీ, ఎస్టీ,మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతికన పరిష్కరించాలి.నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్,నిరంతర పెట్రోలింగ్ తో పాటు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలి అన్నారు.పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహిస్తూ, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించి,ప్రజల సమస్యలను చట్టపరిదిలో తీర్చాలని, ప్రజావాణి, సీ సీ సీ ద్వారా వచ్చిన పిటిషన్ లు త్వరితగతికన విచారణ జరిపి చట్ట పరిధిలో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి. దానికి సంబందించిన రిప్లై లను పంపించాలి. త్రీ లేయర్ పద్ధతి ద్వారా ఎన్ బీ డబ్ల్యూ ఎస్ ఎగ్జిక్యూట్ చేయాలి మొదట కమీషనరేట్ పరిధిలోని, రెండు రాష్ట్ర పరిధిలో, మూడవ లేయర్ లో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన పెండింగ్ ఎన్ బీ డబ్ల్యూ 'ఎస్ ను విభజించి ఒక ప్రణాళిక ప్రకారం ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి ఎగ్జిక్యూట్ చేయాలని సిపి గారు సూచించారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి. ప్రతి పోలీస్ స్టేషన్లో పరిధిలో పాన్ షాప్స్, కిరాణం షాప్స్, స్కూల్స్, కాలేజీ ల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు రవాణాకు పాల్పడుతున్న వారిపై నజరు పెట్టాలని, కేసులు నమోదు చేయాలని సిపి అధికారులకు సూచించారు.ఈ సమావేశం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్ ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, బెల్లంపల్లి సబ్ డివిజన్ సీఐ లు, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి,ఎస్ఐ లు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలి

**- జిల్లా కార్యాలయంలో ఐ టి డి ఏ పి ఓ పేరు చెప్పుకుంటూ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న డిడి.**

**- అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సహకరిస్తున్న జిల్లా డిడి.**

**- ట్రాన్స్ఫర్ పై జిల్లా కార్యాలయానికి ఉద్యోగులు రాకుండా తప్పుడు సమాచారం ఇస్తున్న డిడి.**

**- అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగితో బేరసారాలు మాట్లాడుకోండి అని అంటున్న డిడి.**

**- ఆదాయానికి మించిన ఆస్తులు సంపాదించిన అవినీతి అవుట్సోర్సింగ్ ఉద్యోగిపై వెంటనే ఏసీబీ దాడులు నిర్వహించాలి.**

**- బోడ రమేష్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 23,( నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయం, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో జిల్లా అధికారి అయిన సైదా నాయక్ పై గిరిజన సంఘాలు తీవ్ర విమర్శలు చేశారు. గిరిజన ఐక్య సంఘాల నాయకులు, జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ లు మాట్లాడుతూ, జిల్లా కార్యాలయంలో సాధారణ ట్రాన్స్ఫర్ లు జరిగినా కూడా కొంతమంది తమకు ట్రాన్స్ఫర్ అయిన ప్రదేశానికి వెళ్లకుండా జిల్లా కార్యాలయంలోనే తిష్ట వేసుకున్నారు. అటువంటి వ్యక్తులు గత పది సంవత్సరాల నుండి జిల్లా కార్యాలయాన్ని వదిలి పెట్టకుండా ఉండటాన్ని అదేవిధంగా అధికారులకు ఉద్యోగులకు తప్పుడు సమాచారాన్ని ఇస్తూ జిల్లా కార్యాలయాన్నివదిలిపెట్టకుండా ఇంకా ఇక్కడే పనిచేస్తున్నాడు. అని ప్రశ్నించారు. మరి కొంతమంది హాస్టల్ వర్కర్లు జిల్లా కార్యాలయంలో అవసరానికి మించిన ఉద్యోగులుగా పనిచేస్తున్నారు ఈ విధంగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై జిల్లా డిడి అయిన సైదా నాయక్ ను వివరణ కోరగా అతను ఒక సందర్భంలో%శ్రీ% పిఓ గారు చెప్పినప్పుడు ఇక్కడ పని చేస్తున్నాడు అని మరొక సందర్భంలో పిఓ , సిసి ఫోన్ చేసినప్పుడు ఇక్కడ పనిచేస్తున్నాడని చెప్తున్నారు. మరి ఈ విషయంలో మీకు ఎటువంటి లిఖితపూర్వమైన ఆర్డర్ కాపీ ఏమైనా ఉంటే మాకు రాతపూర్వకంగా ఇవ్వవలసిందిగా మేము కోరగా అటువంటి సమాచారం నా దగ్గర ఏమీ లేదు. నేను ఇవ్వను మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. అదేవిధంగా ఒక జిల్లా అధికారి సంబంధం లేకుండా, అతని ప్రమేయం%శ్రీ% లేకుండా ఒక అవుట్సోర్సింగ్ ఉద్యోగి ఏ విధంగా తన జిల్లా కార్యాలయంలోపనిచేస్తున్నాడో అతనికి జిల్లా అధికారి సైదా నాయక్ ఏ విధంగా సహకరిస్తున్నాడో సమాధానం చెప్పాలి. ఈ విధంగా గత పది సంవత్సరాల నుండి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగి జిల్లా అధికారి ప్రమేయం లేకుండా జిల్లా కార్యాలయంలో ఏ విధంగా పనిచేస్తాడు. సాధారణ ట్రాన్స్ఫర్ లలో ఏ జిల్లాస్థాయి అధికారి గానీ జిల్లాలో పని చేస్తున్నటువంటి ఉద్యోగులు గాని తనకు ట్రాన్స్ఫర్ అయిన ప్రదేశానికి వెళ్ళిపోయారు. కానీ ఒక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారి జిల్లా కార్యాలయాన్ని వదిలి పెట్టకపోవడంలో ఆంతర్యమేముంది అని ప్రశ్నించారు. హాస్టల్ లలో ఉండి ఆశ్రమ పాఠశాలలో చదువుకునే నిరుపేద పిల్లల పొట్టలు కొట్టి, నోర్లు కొట్టి ఆయన దోచుకోవాల్సిన సొమ్ము ఏమైనా మిగిలి ఉందా అని అని ప్రశ్నించారు. ఏ విధంగా జిల్లా అధికారికి అతనికి సహకరిస్తున్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడ్డ ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగి ట్రాన్స్ఫర్ అయిన కూడా వెళ్లకుండా దౌర్జన్యంగా జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగిపై డిడి సైదా నాయక్ కు కంప్లైంట్ చేయడానికి వెళ్తే ఒక జిల్లా అధికారి ఒకే లంబాడి సామాజిక కులానికి చెందిన వ్యక్తులు మీరు ఏమైనా ఉంటే%శ్రీ% మాట్లాడుకోమని ఉచిత సలహాలు ఇస్తున్నాడు. ఈ విధంగా అవినీతి అక్రమాలకు పాల్పడ్డ ఉద్యోగులకు సహకరిస్తున్న జిల్లా అధికారి అయిన సైదా నాయక్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, జిల్లా నాయకులు హత్తిరం నాయక్, మంగీలాల్ నాయక్, సాయి నాయక్ చక్రవర్తి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీ యజమానుల కడుపులు కొట్టకండి...

**- కూలిల బతుకులు ఆదుకోండి.. ఎన్సీపీ పార్టీ గోలివాడ ప్రసన్నకుమార్**




రామగుండం ఆగస్టు 23, నిజం న్యూస్.కష్ట జీవుల బతుకులను ఆగం చేస్తున్న బుల్డోజర్ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర..ఎన్సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు అన్నారు.స్థానిక గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ.. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కక్ష్య పూరిత రాజకీయాలు చేస్తున్నారని, రామగుండం కార్పోరేషన్ పరిధిలో సుమారు 250 పైచీలుకు ఫ్లెక్సీ బోర్డులను అకారణంగా తీసివేసి సుమారు 200 మంది ఉపాధికి తీవ్ర నష్టం కలిగించడం జరిగిందని, రామగుండం కార్పోరేషన్ లో సుమారు10 ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపులు ఉండగా,వాటి యజమానులు అప్పులు చేసి, బ్యాంకులలో లోన్లు తీసుకొని అనేక మందికి ఉపాధి కల్పిస్తున్నారని, కానీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అనాలోచిత చర్యల వలన వారి వద్ద పనిచేసే వారికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది, కనీసం షాపులకు కిరాయిలు కట్టలేక పోతున్నారు. బ్యాంకు ఈఎంఐ లు, అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. హైవేలపైన ఫ్లెక్సీ బోర్డులను తొలగించినప్పుడు, హైవేలకు వంద మీటర్ల దూరంలో వైన్స్ షాపులు,బార్ షాపులు ఉండాలనే ఆదేశాలను కూడా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాటించాలని, హైవేలపైన ట్రాఫిక్ సిగ్నల్స్ కూడా ఉండకూడదు,కానీ రామగుండం కార్పోరేషన్ ఏరియాలో ట్రాఫిక్ సిగ్నల్స్ వలన ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి,వైన్స్,బార్ల వలన నిత్యం ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. వాటిని వదిలివేసి ఫ్లెక్సీ బోర్డులను తొలగించి కష్ట జీవుల బతుకులపైన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ బుల్డోజర్ తోలుతున్నాడని, రామగుండం కార్పోరేషన్ కు ప్రతి సంవత్సరం సుమారు నలభై లక్షల రూపాయలు ఆదాయం వచ్చే ఫ్లెక్సీ బోర్డులను తొలగించి కార్పోరేషన్ ఆదాయానికి గండి పడుతుందని,ఫ్లెక్సీ షాపు యజమానులు భయభ్రాంతులను గురవుతున్నారని, వారు అప్పులపాలై ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటే, దానికి భాధ్యత ఎమ్మెల్యే వహిస్తాడా? వారి కుటుంబం రోడ్డున పడితే ఆ భాధ్యత ఎమ్మెల్యే తీసుకుంటాడా?అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మొదటగా హైవేలపైన ఉన్న వైన్స్,బార్లను తొలగించాలని, వంద మీటర్ల దూరంలో ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని, తీసివేసిన ఫ్లెక్సీ బోర్డులను వెంటనే ఏర్పాటు చేపించాలని, ఎన్సీపీ పార్టీ ఫ్లెక్సీ షాపు యజమానులకు అండగా ఉంటుందని, ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో ఎన్సీపీ పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, గుళ్లపల్లి రాజ్ కుమార్, కోట శ్రీనివాస్, మహిళా నాయకురాల్లు మామిడిపల్లి రాజేశ్వరి, నూనె కనకలక్ష్మీ, అర్కుటి పద్మ, దేశబత్తుల రజిత, గుంటి విజయలక్ష్మీ, బద్రి లక్ష్మీ, మడిపెల్లి దేవమ్మ, ఇరుకుల్ల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు లక్షల రూపాయల తో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి.**

**- ఎమ్మెల్సీ రవీందర్రావు సిడిఎఫ్ నిధుల నుండి రూ, ఐదు లక్షల రూపాయల మంజూరు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 23,( నిజం న్యూస్)మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు గాంధీపురంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు సీడీఎఫ్ నిధుల నుండి 5 లక్షల రూపాయలతో కొండపల్లి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న సిసి రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన,మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి ,సమావేశంలో పాల్గొన్న వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న ,యూత్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి , స్థానిక వార్డు కౌన్సిలర్ చల్లాల ఉమ యాకయ్య , మంగళంపెల్లి కన్న ,జెర్రిపోతులవెంకన్న ,పుచ్చాకాయల రామకృష్ణ, బానోత్ హుస్సేన్, ధరంసోత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్ఓఆర్ చట్టం పై సమావేశం...

**- ముఖ్య అతిథులుగా హాజరైన ఆరో ఆరు చట్టం కమిటీ సభ్యులు సునీల్. మానుకోట శాసనసభ్యులు డాక్టర్ బానోతు మురళి నాయ క్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 23,( నిజం న్యూస్)కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో నూతన ఆర్ఓఆర్ చట్టంపై జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అధ్యక్షతన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి శుక్రవారం (వర్క్ షాప్) సమావేశం నిర్వహించారు,ఈ సమావేశానికి ధరణి, నూతన ఆర్ఓఆర్ చట్టం కమిటీ సభ్యులు సునీల్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ బానోతు మురళి నాయక్, లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, ఈ సందర్భంగా భూమి సునీల్ మాట్లాడుతూ, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే నూతన ఆర్ఓఆర్ చట్టం, రూపకల్పనలో ప్రజలు, రైతులు,సీనియర్ అధికారులు, నుండి అభిప్రాయ సేకరణ కోసం ఈ సమావేశాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే శుక్రవారం జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రజల మధ్యలో ఏర్పాటు చేయడం జరిగిందనిఅన్నారు,రైతులకుసౌకర్యార్థము ఈ నూతన చట్టం రూపొందించుకోవడం జరుగుతుందని, గతంలో జరిగిన చిన్న చిన్న పొరపాట్లు, సమస్యలు పరిష్కారం అవుతాయాన్నారు. ప్రతి గ్రామానికి సంబంధించి హక్కుల రికార్డు తయారు చేయడం, దాని ద్వారా రైతులకు వివిధ రకాల సౌకర్యాలు కలుగుతాయని, ఏ సమయంలో ఏ విధంగా భూమి కొనుగోలు తదితర విషయాలకు సంబంధించి వివరాలు ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయడం తదితర అంశాలు రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి, సభ్యులు, రెవెన్యూ మంత్రి, కలిసి నిర్ణయం తీసుకోనున్నారని తెలిపారు, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ బానోత్ మురళి నాయక్ మాట్లాడుతూ, ప్రస్తుతం 80 శాతం వరకు జిల్లాలో భూ సమస్యలు ఉన్నాయని వాటి యొక్క పరిష్కారం నూతన చట్టం ద్వారా అమలు జరుగుతుందన్నారు.కేసముద్రం మండలం, నారాయణపురం, మహబూబాబాద్ మండలం మన్నహాడ్, కంబాలపల్లి, గూడూరు మండలం సీతా నాగారం, లలో ముఖ్యమైన భూ సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సునీల్ ద్వారా కోరారు. సమావేశంలో పాల్గొన్న రైతులు వివిధ వర్గాల ప్రజలు , వెంకన్న, ఆర్డీవో తౌర్రూరునరసింహారావు, రైతు ఏనుగు వెంకట్ రెడ్డి, మల్లయ్య, బోడ రమేష్, ఐలుమల్లు, మార్నేని వెంకన్న, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, తదితరులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు, ఈ చట్టం ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణ చేయాలని, వివిధ ముటేషన్లలో వేరుగా పడిన భూమిని విభజించాలని, మండలాల వారీగా రెవెన్యూ అధికారులు, సర్వేయర్లను, నియమించాలని, కొందరు సూచనలు తెలిపారు, అంతకుముందు రైతులు ప్రజలు సమావేశంలో పాల్గొన్న వివిధ వర్గాల వారి సందేహాలకు సునీల్ సమాధానాలు ఇచ్చారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు ప్రజలకు అవగాహన కల్పించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని సమావేశంలో పాల్గొన్న అతిథులు తెలిపారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో , మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతన చట్టంపై వర్క్ షాప్ సమావేశం నిర్వహించడం జరిగిందని, జిల్లా స్థాయిలో వచ్చిన అభిప్రాయాలను రాష్ట్రానికి పంపడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు అన్ని మండలాల తాహసిల్దార్స్, రైతులు, సీనియర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.%శ్రీ

# ముదిరాజుల సమస్యలు పరిష్కారమైతాయి...

**- ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి హామీ.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 23,( నిజం న్యూస్) రాష్ట్రంలో ముదిరాజుల సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో త్వరలో చర్చించి అన్ని విషయాలను పరిష్కరించడం జరుగుతుందని ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డిహామీఇచ్చారు.హైదరాబాదులోని వేం నరేందర్ రెడ్డి నివాసంలో రాష్ట్ర శుక్రవారం ముదిరాజ్ సంఘాల ప్రతినిధులు కలిసి రాష్ట్రంలోని ముదిరాజులు ఎదుర్కొంటున్న 14 అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరడం జరిగినది. త్వరలో ముఖ్యమంత్రి కి వద్దకు ముదిరాజు ప్రతినిధులను తీసుకువెళ్లి సమస్యల పరిష్కారంపై చర్చించేందుకు అవకాశం కల్పిస్తానని తెలిపారు.ముదిరాజులను బిసి-డి నుండి" ఏ " కు మార్చే అంశాన్ని సుప్రీంకోర్టు ఆదేశాలను పరిశీలించి త్వరలో బీసీ కమిషన్ ఏర్పాటు చేసి కమిషన్ ద్వారా నిర్ణయం తీసుకొని ముదిరాజులకు న్యాయం చేస్తామని అన్నారు. రానున్న మంత్రివర్గ విస్తీర్ణంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన శ్రీహరి ముదిరాజ్ మంత్రిగా అవకాశం ఉందని అన్నారు. ముదిరాజు సామాజిక వర్గంకు చెందిన మరో నాయకుడు నీలం మధు ముదిరాజ్ కూడా రానున్న కొద్ది రోజుల్లోనే సముచిత స్థానం దక్కుతుందని తెలిపారు. రాష్ట్రంలో ముదిరాజు సామాజిక వర్గానికి చెందిన వారు 14 సమస్యలతో నిత్యం అనేక ఇబ్బందులు%శ్రీ% ఎదుర్కొంటున్నారని ఈ సమస్యలను పరిష్కరించాలని ముదిరాజు ప్రతినిధులు%శ్రీ% నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగినది. కాంగ్రెస్ పార్టీ సంవస్థ గత కమిటీలో స్థాయిలను బట్టి ముదిరాజులకు ప్రాతినిధ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. జనాభా అధిక ఉన్న ముదిరాజులకు అన్ని అవకాశాలు సరియైన రీతిలో స్థాయిలను బట్టి అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాష్ట్రంలోని మత్స్య కార్మికులను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలోని ముదిరాజుల సంఖ్యకు అనుగుణంగా కార్పొరేషన్ చైర్మన్లు, కార్పొరేషన్ డైరెక్టర్ల గా అవకాశం కల్పించాలని కోరగా ఈ ప్రతిపాదన %శ్రీ% ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ ఏర్పాటుచేసి చైర్మన్ గా బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజు ని నియమించిన దానిలో పదివేల కోట్ల రూపాయలు కేటాయించి, కార్పొరేషన్లు డైరెక్టర్లుగా అవకాశం కల్పించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తామన్నారు. జీవో ఎంఎస్ 6 ప్రకారం రాష్ట్రంలోని ముదిరాజు మత్స్యకార్మికులకు నూతన సభ్యత్వాలు ఇస్తూనే, నూతన సొసైటీలు ఏర్పాటు చేసేదానిపై మత్స్యశాఖ కమిషనర్ తో ప్రతినిధి బృందంతో చర్చలు జరిపే ఏర్పాట్లు చేస్తానన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న మత్స్య దోపిడీలు, దొంగతనాలు అరికట్టేందుకు మత్స్య రక్షణ చట్టం ఏర్పాటు చేసేందుకు సహకరిస్తానని అన్నారు. గత ప్రభుత్వం రిజర్వాయర్లలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు మల్టీ నేషనల్ కంపెనీలతో ఒప్పందం చేసుకుందనిను దానికి రద్దు చేయుటకు సాధ్యసాధ్యాలను పరిశీలిస్తానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సామర్థ్యాన్ని, నాయకత్వం లక్షణాలు ఉన్న ప్రతి ముదిరాజుకు అవకాశం కల్పిస్తానని ఈ మేరకు ఆయా ముదిరాజులు స్థానిక ప్రజాప్రతినిధులతో వెంట ఉంటూ నాయకులుగా అభివృద్ధి చెందాలని, అలాంటి ముదిరాజులకు తప్పకుండా అవకాశం కల్పిస్తూ ప్రాతినిధ్యం పెంచటం జరుగుతుందన్నారు. ముదిరాజ్ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి కేటాయించిన ఐదు ఎకరాల భూమి విషయంలో ముదిరాజు ప్రతినిధులతో చర్చలు జరిపి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వేం నరేందర్ రెడ్డి ని కలిసిన ప్రతినిధులలో తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్, షాదునగర్ శాసనసభకు పోటీ చేసిన అందే బాబన్న ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి మద్దెర సంతోష్ ముదిరాజ్, ముదిరాజ్, తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శిలు శైలేంద్ర శివయ్య ముదిరాజ్, బోళ్ల కరుణాకర్ ముదిరాజ్, అంబర్పేట్ నియోజకవర్గం నుండి పోటీ చేసిన నిజ్జన రమేష్ ముదిరాజ్, కొరివి కృష్ణస్వామి విగ్రహ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు పిట్ల నగేష్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దమ్మిగారి కనకయ్య ముదిరాజ్. తెలుగు రిషి కుమార్ ముదిరాజ్,రాజు ముదిరాజ్ బొజ్జ అనిల్ ముదిరాజ్, ప్రణీత్ ముదిరాజు, నాగేశ్వరరావు ముదిరాజు తదితరులు ఉన్నారు.

# బెల్ట్ షాపుల నిర్మూలనపై అబ్కారి శాఖ విఫలమేనా...?

**-మద్యానికి చిందరమౌవుతున్న పేద,మధ్యతరగతి కుటుంబాలు.**
**-దృష్టి సారించాలని ప్రజల వేడుకోలు.**



బయ్యారం:ఆగష్టు. 23.( నిజం చెపుతాం) బయ్యారం మండలంలోని గ్రామాలలో మద్యం ఏరులై పారుతున్నా కనీసం కన్నెత్తి కూడా చూడని అబ్కారీ అధికారులు మండలంలోని గ్రామ పంచాయతీలలో మద్యం విక్రయాలు జోరందుకున్నాయి. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో మూడు నుండి ఐదు పైగా బెల్ట్ షాపులు యదేచ్ఛగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. మండల కేంద్రంలో గల మూడు వైన్ షాపులపై పటిష్టమైన పర్యవేక్షణ మాత్రం కరువైంది. మధ్యానికి బానిసైన కొందరు సమయపాలన లేకుండా మద్యం సేవిస్తుండడంతో ఆయా కుటుంబాలలో భార్యభర్తల మధ్య తగాదాలు, ఆర్థికఇబ్బందులు ఏర్పడుతున్నాయి.అబ్కారీ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం, ప్రజల్లోచర్చంశనీయమైంది.మండల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలోనూ బెల్టుషాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నా అబ్కారీ శాఖ అధికార యంత్రాంగం మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. మండల కేంద్రంలో మూడు వైన్ షాపులున్నాయి. కానీ మండల పరిధిలోని గ్రామాలలో మూడు లేదా అంతా కంటే ఎక్కువ బెల్టుషాపులు నిర్వహణ జరుగుతుందంటే ఆబ్కారీ శాఖ వైన్ షాప్ నిర్వాహకులకు మధ్య ఎంతటి ఒప్పందం ఉందో అర్థమవుతుంది. గ్రామాల్లో తెల్లారింది మొదలు అర్ధరాత్రి వరకు విచ్చలవిడిగా మద్యం విక్రయాలు సాగుతున్నాయి. గ్రామాల్లోని బెల్టుషాపులు నిర్వాహకులు వైన్స్ యజమానులతో మాట్లాడుకొని కుమ్మక్కు అయ్యి ఎమార్పీ ధర కంటే ఒక్కో మద్యం సీసాపై 10 నుంచి 15 రూపాయలు ఎక్కువగా కొని గ్రామాల్లో మద్యం ప్రియుల నుండి ఒక్క సీసా నుండి 20 నుంచి 25 రూపాయల వరకు అదనంగా వసూలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. వైన్ షాపులలో దొరకని బ్రాండ్లు కూడా బెల్టు షాపులలో దొరుకుతున్నాయంటే ఆబ్కారీ శాఖ పర్యవేక్షణ పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు . పేద,మధ్యతరగతి కుటుంబాలు గల గ్రామాలలో రోజంతా కాయకష్టం చేసి సంపాదించిన కూలీ డబ్బులు మద్యం కోసం ఖర్చు చేస్తున్నారు. దీంతో ఆయా కుటుంబాలలో తగాదాలకు దారి తీస్తుంది. మద్యం మత్తులో కుటుంబాలలో ఘర్షణలకు దారితీసి హత్యలు జరిగిన ఘటనలు కోకొల్లలు, విచ్చలవిడి మద్యం విక్రయాల వల్ల విద్యార్థులు సైతం చెడు వ్యవసనాలకు అలవాటు పడుతున్నారు. ఇకనైనా బెల్ట్ షాపులపై దృష్టి సారించాలని ప్రజలు ఎక్సైజ్ శాఖ అధికారులు వేడుకుంటున్నారు.

# భూమాత ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం...

**- పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్.**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 23,( నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలోజరుగుతున్నటువంటి తెలంగాణ రికార్డుల బిల్లు 2024 ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్శాసనసభ్యులు శ్రీ డాక్టర్ భూక్యా మురళి నాయక్.ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి తెలంగాణ సవరణ బిల్లు 2024 పజా అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వారి సలహాలను సూచనలను తీసుకొని ప్రజాభిప్రాయం మేరకు భూమాత పోర్టల్ ను ఏ విధంగా నడిపించాలనే దానిపై రైతుల నుండి మేధావుల నుండి సలహా సూచనలను తీసుకోవడం జరుగుతుంది యొక్క ప్రజా సేకరణ అభిప్రాయాలను సేకరించి వారి యొక్క అంశాలను పరిగణించి ప్రభుత్వం అమలు పరుస్తుందని పేర్కొన్నారు. ఈప్రక్రియనుపర్యవేక్షించేందుకు సలహాసూచనలనుఇచ్చేందుకు ప్రత్యేక భూమాతపర్యవేక్షకులు గా వచ్చినటువంటి సునీల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూమహబూబాబాద్ నియోజకవర్గంలోని కొన్ని మండలాలలో సమస్యలను కేసముద్రం గూడూర్ మహబూబాబాద్ ప్రాంతంలో కొన్ని గ్రామాలలో ఉన్నటువంటి దుర్భేద్యమైన భూ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని వారిని కోరారు.ఎమ్మెల్యేగా గెలిచిన కొద్దీ కాలంలోనే నా దగ్గరకు వచ్చినటువంటి ఎక్కువ సమస్యలు ఏమైన ఉన్నాయ్ అంటే అవి భూ సమస్యలే కావడంతో విశేషం, టిఆర్ఎస్ యొక్క నాయకులు ధరణి పోర్టల్ ద్వారా ఏ విధంగా వారి భూధందా కార్యచరణ నడిసిందోఅర్ధంచేసుకోవాలన్నారు. కచ్చితంగా భూమాత పోర్టల్ ద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చి వారికి సులభ తరం అయ్యే విధంగా చర్యల చేపడతామన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల నష్టపోయిన ప్రతి సెంట్ భూమిని వారికి తిరిగి ఇచ్చే విధంగాచర్యలుచేపడతామన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ , పలు మండలాల ఎమ్మార్వోలు భూమాత పోర్టల్ సంబంధిత స్పెషల్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బుడగ జంగాల సమస్యలపై తహసిల్దార్ ఆఫీస్ ముట్టడి



గార్ల, ఆగస్టు 23, నిజం న్యూస్: పొట్ట కూటి కోసం సంచార జీవితం గడుపుతున్న బుడగ జంగాల ప్రధాన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, తాహసిల్ ఆఫీస్ ముట్టడి చేస్తామని, సిపిఎం జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, భూక్య హరి నాయక్ లు డిమాండ్ చేశారు. మండలంలోని ముల్కనూరు పంచాయతీ గుంపెల్లగూడెం గ్రామంలో బుడగ జంగాల కాలనీ లో పలు సమస్యలపై సిపిఎం అధ్వర్యంలో శుక్రవారం సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విషజ్వరాల ప్రభావం అధికంగా ఉన్న తరుణంలో దోమల మందు కొట్టాలని,రోడ్లు బురద మాయం గా ఉండి నడవ లేని స్థితిలో ఉన్నాయని సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని, డిమాండ్ చేశారు. విషపురుగులతో ప్రమాదం పొంచి ఉందని పరిశు భ్రంగా చేయించాలని, డ్రెయినేజీ లు అసంపూర్తిగా, విధి లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బుడగ జంగాల కు కుల ధృవీకరణ పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణలో బుడగ జంగాల కు అధిక ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై ఈ నెల 29న తహశీల్దార్ కార్యాలయం ఎదుట అందోళన, ధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు ప్రవీణ్,కుల పెద్దలు సాయిరాం, సమ్మయ్య,యం.వీరన్న, బి.వెంకటేష్, సమ్మయ్య,కె.లక్ష్మయ్య, రమేష్, కోటయ్య, కొండయ్య, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అంతరిక్ష పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**- ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వర్లు.**



బయ్యారం:ఆగష్టు 23.(నిజం చెపుతాం)ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుండే శాస్త్ర,సాంకేతిక,అంతరిక్ష పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలంటూ జడ్ పి హెచ్ ఎస్ కొత్తపేట ప్రధానోపాధ్యాయులు తమ విద్యార్థులకు ....శుక్రవారం మండలంలోని కొత్తపేట జడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు తయారు చేసిన చంద్రయాన్ 3 మోడల్ మరియు ప్రత్యేక వ్యోమగామి వేశదారణలో నమూనాలను రూపొందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతరిక్ష పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని,భావి భారత శాస్త్రవేత్తలు గా ఎదగాలని,నేటి విద్యార్థులే భావితరాల భవితవ్యపు మేదావులు అని వారు తెలిపారు. ఈ కార్యమమంలో ప్రధానోపాధ్యాయులు తో పాటు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తిరు వెంకటాచార్యులు, సైన్స్ ఉపాధ్యాయులు ప్రకాష్ రెడ్డి, నహెద్,సరస్వతి, గోవర్ధన్,పాఠశాల బృందం,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.కోవాలి

# అధైర్య పడొద్దు అండగా ఉంటా

**- మిర్చీ బోర్డ్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాశిరెడ్డి సాంబశివరెడ్డి.**



తెలంగాణం, మంగపేట, (ఆగస్ట్ 23)ములుగు జిల్లా మంగపేట మండలానికి చెందిన పాత్రికేయుడు బోడ ప్రవీణ్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రి నుంచి ఇంటికి రాగా సహచరులద్వారా సమాచారం తెలుసుకున్న జాతీయ మిర్చీ బోర్డ్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి శుక్రవారం స్థానిక పాత్రికేయులు కటుకూరి సాంబశివరావు,జానపట్ల జయరాజు తో కలిసి మండలంలోని తిమ్మంపేట గ్రామంలో బోడ ప్రవీణ్ నివాసానికి వెళ్లి పరామర్శించి కుటుంబసభ్యులతో మాట్లాడి మనోధైర్యం నింపి ఆర్థిక సహాయం అందించారు.కొద్ది రోజుల్లోనే పూర్వపు స్థితి వస్తుందని ధైర్యంగా ఉండాలన్నారు తాను ఎప్పటికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.పాత్రికేయుడు బోడ ప్రవీణ్ అనారోగ్యం విషయాన్నీ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరుకి కృషి చేస్తానన్నారు. పాత్రికేయులకు మంత్రి సీతక్క కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమం లో తిరుపతి రావు, సమ్మయ్య పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి



**- లింగాల మహేష్ గౌడ్ తెలంగాణ స్టేట్ కంట్రీబుటరి పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి**

డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ ఆగస్టు 23 నిజం న్యూస్ రహస్య 28 జీవోతో సిపిఎస్ విధానాన్ని ఉద్యోగ ఉపాధ్యాయుల మెడకు చుట్టిన మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని వాగ్దానం చేసి మ్యానిఫెస్టోలో పెట్టి నాలుగు రాష్ట్రాల్లో రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మన రాష్ట్రంలో కూడా తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచి ఉద్యోగ,ఉపాధ్యాయుల కుటుంబాలలో వెలుగు నింపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ సీతారాంపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ హర్జన ఉపాధ్యాయులు మంగీలాల్, కవిత,వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి,సందీప్ కుమార్ పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ది కోసమే బి.ఆర్.ఎస్.ధర్నాలు



చెన్నరావుపేటరిపోర్టర్ ఆగష్టు 23(నిజం న్యూస్ ) రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తున్నారని కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి ఎద్దేవా చేశారు..ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ హామీ నెరవేర్చడంతో బి.ఆర్.ఎస్.నాయకులు జీర్ణించుకోలేక కడుపుమంట అసూయ ఈర్ష్యతో రాజకీయ లబ్ది కోసం ధర్నాలు చేస్తున్నారని కిసాన్ కాంగ్రెస్ సెల్ మండల అధ్యక్షుడు కడుదురీ సంపత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులకు ఆనాడు రైతుల బాధలు కనబడలేదా?అని ప్రశ్నించారు.ఆనాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం కనీసం 50 వేల రూపాయలు అయిన మాఫీ చేసిందా అని ప్రశ్నించారు.ఎన్నికల ముందు హడావుడి చేసి ప్రొసీడింగ్స్ లేని పనులకు కేవలం పేపర్ల ప్రకటనలు ఇచ్చుకొని ఎన్నికల్లో లబ్ది పొందాలని చూశారని ప్రజలు బుద్ధి చెప్పిన బి ఆర్ ఎస్ నాయకుల తీరు మారలేదని అన్నారు.. ఆనాటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంలో రుణమాఫీ చేసిందో నేడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో హామీ ప్రకారం రైతులకు 2లక్షల రూపాయల హామీ నెరవేర్చిందని సాంకేతిక సమస్యలతో రుణమాఫీ కానీ వారు ఆందోళన చెంది మోసపూరిత బి.ఆర్.ఎస్.పార్టీ నాయకుల మాటలు విని ఆగం కావొద్దని అర్హత ఉండి రుణమాఫీ జరగని రైతులు స్థానిక వ్యవసాయ శాఖాధికారి కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు అందిచాలని అర్హులైన ప్రతి రైతుకు చెప్పిన మాట ప్రకారం 2లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేసి తీరుతుందని అన్నారు.ఇన్నాళ్లు అధికారంలో ఉండి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించిన మీరా మాకు నీతులు చెప్పేది అంటూ బిఆర్ ఎస్ నాయకులను ప్రశ్నిస్తున్నానని అన్నారు.హామీ ప్రకారం రాష్ట్రం తీవ్రంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా రైతుల సంక్షేమం కోసం వారిని రుణ విముక్తులను చేయడం జరిగిందని అన్నారు.ఇప్పటికైనా బి.ఆర్.ఎస్.నాయకులు పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని సూచించారు.

# ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్ సాయి ఫంక్షన్ హాల్ ను,సందర్శించిన సిఐ అనుముల శ్రీనివాస్,ఎసై ఎస్కె తాజోద్దీన్




ఏటూరునాగారం, ఆగస్ట్ 23 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరునాగారం లోని,సాయిబాబా దేవాలయం మిటీ,ఆధ్వర్యంలో,నిర్వహిస్తున్న ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్ సాయి ఫంక్షన్ హాల్ ను,సీఐ అనుముల శ్రీనివాస్, ఎసై తాజోద్దీన్ శుక్రవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, మహిళలు కూడా,స్వయం ఉపాధి రంగంలో ముందు ఉండాలని,మహిళలు ప్రతి కుటుంబంలో ఏవిధంగా, తెలివితో పైకి రావాలంటే, ఆరు సూత్రాలను వారికి ,సవివరంగా వివరించారు. అలాగే స్థానిక ఎసైతాజోద్దీన్మాట్లాడుతూ,మహిళలు కూడా కుటుంబ భారం,ఎక్కువగా ఉండటంతో ,వ్యాపార రంగంలో కూడా ముందు ఉండాలని,వారి కాళ్లపై నిలబడి,కుటుంబాన్ని పోషించుకునే స్థాయిలో ఉండాలని సూచించారు.అలాగే వారు స్వయంగా చేతితో వేస్తున్న, ఎంబ్రాయిడరీ ,మగ్గం వివిధ డిజైన్ లను చూసి,మహిళలను సంతోష బుచ్చారు. అలాగే ఇప్పటి వరకు నేర్చుకున్న వివిధ ప్రాంతాలకు చెందిన నలుగురు మహిళలు,నేర్చుకున్న పనిని వారి ఆనందాన్ని వెలిబుచ్చారు.అనంతరం మొదటి బ్యాచ్, రెండవ బ్యాచ్ మహిళలతో గ్రూపు ఫొటో దిగారు.అనంతరం వారికి డ్రెస్ పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో శిక్షకురాలు రజిత, సృజన డైరెక్టర్ రవి, ఆలయ చైర్మన్ ప్రభాకర్, సహాయ కార్యదర్శి గంజి రమేష్ తోపాటు శిక్షణ పొందుతున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పిఈటి జాటోతు రజిత పై వెంటనే చర్యలు తీసుకోవాలి

**- ఈసం గణేష్ తుడుం దెబ్బ జిల్లా నాయకుడు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 23,( నిజం న్యూస్) కేజీబీవీ గూడూరు లో పి ఈ టి గా విధులు నిర్వహిస్తున్న జాటోత్ రజిత పై వచ్చిన ఆరోపణలు వాస్తవమని తెలినప్పటికి ఆమె పై చర్యలు తీసుకోకుండా ట్రాన్స్ఫర్ పేరిట ఇతర జిల్లాకు పంపి ఆమెని కాపాడాలని చూస్తున్న జిల్లా విద్యా శాఖధికారి పి. రామారావు. పిఈటిపై వచ్చిన ఆరోపణలు నిజమని తేలినప్పటికినే రెండు నెలలు గడుస్తున్న ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లకుండా తన వద్దనే పెట్టుకొని ఉద్దేశపూర్వకంగా తాత్సారం చేస్తూ వస్తున్నాడని ఈసం గణేష్ తీవ్రంగా విమర్శించాడు. కేజీ బీవీల ట్రాన్స్ఫర్ షెడ్యూల్ రాగానే ఇదే అదునుగా భావించి సదరు రజిత ట్రోన్సర్ అప్లికేషన్ పై సంతకం పెట్టవలసిందిగా ఎస్ఓ ని ఫోన్ ద్వారా బెదిరించి సంతకం పెట్టించిన ఈ జిల్లా విద్యాశాఖ అధికారి పై కూడా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఈ సం గణేష్ కోరారు. ఆరోపణలు రుజువని తేలిన రజిత ట్రాన్స్ఫర్ నిలుపుదల చేసి వెంటనే ఆమెపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల జిల్లా తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.సదరు పి ఈ టి పై వచ్చిన ఆరోపణలు నిజమని తేలి ఇప్పటికి రెండు నెలలు గడుస్తున్నా కూడా ఇట్టి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లకుండా తన వద్దనే పెట్టుకొని ఉద్దేశ్యపూర్వకంగా తాత్సరం చేస్తూ వచ్చారు. నిన్న కేజీబీవీ ల ట్రాన్స్ఫర్ షెడ్యూల్ రాగానే ఇదే అదనుగా భావించి సదరు రజిత ట్రాన్స్ఫర్ అప్లికేషన్ పై సంతకం పెట్టవలసింది గా ఎస్ ఓ ని ఫోన్ ద్వారా బెదిరించి సంతకం పెట్టించారు.ఆరోపణలు రుజువని తెలీనా రజిత ట్రాన్స్ఫర్ నిలుపుదల చేసి వెంటనే ఆమెపై చర్యలు తీసుకోవాలి. లేనియెడల జిల్లా గూడూరు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తుడుం దెబ్బ జిల్లా నాయకుడు ఈసం గణేష్ తెలిపాడు.

# దివ్యాంగులను నిస్సహాయ పరిస్థితి నుండి బయటకు తీసుకురావడమే ఈ గుర్తింపు శిబిరం ముఖ్య ఉద్దేశ్యం

**- అర్హులైన దివ్యాంగులందరికీ సహాయ ఉపకరణాలు తప్పకుండా అందించడం జరుగుతుంది.**

**- ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా.**





ఏటూరునాగారం ఆగస్ట్23 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మూడవ రోజు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు సీతక్క ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆలీంకో సంస్థ హైదరాబాదు వారి సహకారంతో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను అందించుటకు గాను అర్హులను గుర్తించు శిబిరమును ఎటూరునాగారం లోని గిరిజన భవన్ నందు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు విభిన్న ప్రతిభాపాటవాలు కలిగి ఉన్న నైపుణ్యవంతులని, వారికి సరైన చేయూతను అందిస్తే అద్భుతాలు సృష్టించగలరని అన్నారు. సాటి వారి తోడ్పాటు, సరైన సహకారం అందిస్తే దివ్యాంగులు కూడా ఎవరిపైనా ఆధార పడకుండా వారి పనులు వారే చేసుకోగలుగుతారని అన్నారు. ఆ ముఖ్య ఉద్దేశ్యంతో నే దివ్యాంగులు వారి వెనుకబాటుకు కారణమైన వైకల్యాన్ని జయించి ముందడుగు వేసేలా వారికి అవసరమైన సహాయ ఉపకరణాలు మరియు పరికరాలు అందించుటకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కావున ఇక్కడికి విచ్చేసిన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం ద్వారా ఉపకరణాలు అందిస్తున్న అలింకో సంస్థ ప్రతినిధులను మరియు ఈ శిబిరాలను విజయవంతంగా నిర్వహిస్తున్న మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధులు సంక్షేమ శాఖ - ములుగు జిల్లా సిబ్బందిని అభినందించారు.అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన వారిలో కొందరికి సదరం సర్టిఫికెట్లు లేవనే విషయాన్ని దివ్యాంగులు కొందరు ఐటిడిఎ పీవో దృష్టికి తీసుకురాగా డి ఆర్ డి ఏ తరపున ప్రత్యేకంగా ఓ అధికారిని ఇక్కడ ఏర్పాటు చేశామని కావున సదరం సర్టిఫికెట్లు రానివారు ఆ అధికారికి తమ దరఖాస్తులను సమర్పిస్తే సదరం క్యాంపు సమయం లో సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు.అనంతరం జిల్లా సంక్షేమాధికారిణి స్వర్ణలత మాట్లాడుతూఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వెంకటాపురం, వాజేడు ప్రాంతాలకు చెందిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు, పరికరాలను అందించుట కొరకు అర్హులైన దివ్యాంగుల గుర్తింపు శిబిరాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని, దివ్యాంగులు దూర ప్రాంతాల నుండి రావడం వారికి ఇబ్బంది అవుతుందనే ఉద్దేశ్యంతో వారి సౌకర్యార్థమై ఏటూరునాగారం కేంద్రం గా గిరిజన భవన్ లో ఈ అర్హులను గుర్తించు శిబిరంను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కావున హాజరైన దివ్యాంగులు అందరూ ఇట్టి శిబిరాన్ని ఉపయోగించుకొని వారికి అవసరమైనటువంటి సహాయ ఉపకరణాలను పొందాలని తెలిపారు.ఈ రోజు కన్నాయిగూడెం మండలం నుండి హాజరు కాలేకపోయిన వారు శనివారం రోజు కన్నాయిగూడెం మండల కేంద్రం లో నిర్వహించబోవు శిబిరానికి హాజరు కావచ్చుని తెలిపారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఏటూరునాగారం ప్రాజెక్టు సీడీపీవో శ్రీమతి ఈపి ప్రేమలత మాట్లాడుతూ ఈరోజు ఈ శిబిరానికి 5 మండలాల నుండి అధికసంఖ్యలో దివ్యాంగులు హాజరు కావడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయి లోకి వెళ్లేలా చర్యలు చేపట్టిన ఈ 5 మండలాల ఎంపిడివో లు, ఎంపీవోలు లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లందరికీ ధన్యవాదాలు తెలిపారు. అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలీంకో సంస్థ ప్రతినిధి ఆశిష్ మాట్లాడుతూ దివ్యాంగులు 40 శాతం వైకల్యం పైబడినటువంటి వారిని మరియు 80 శాతం వైకల్యం పైబడినటువంటి వారిని ప్రత్యేకంగా గుర్తించి వారి వారి అవసరాలను బట్టి వారికి రకరకాల సహాయ ఉపకరణాలను నిర్ణయించి అందివ్వడం జరుగుతుందని తెలిపారు.దివ్యాంగుల కొరకు ప్రత్యేకంగా ఈరోజు ఏటూరునాగారం లోని గిరిజన భవన్ లో ఈ సహాయ ఉపకరణాలు అందించుటకు అర్హులను గుర్తించు శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని, ఈ శిబిరం ద్వారా ఈ పరిసర ప్రాంతాల్లోని అనేకమంది దివ్యాంగులు లబ్ధి పొందుతారని తెలిపారు.అనంతరం దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర మరియు జిల్లా నాయకులు పూజారి మాణిక్యం, భాస్కర్ లు మాట్లాడుతూ మంత్రి వర్యులు ధనసరి అనసూయ (సీతక్క) తన పుట్టిన నేలపై, తన నియోజకవర్గంపై మమకారంతో ముఖ్యంగా దివ్యాంగులకు ఈ సహాయ ఉపకరణాలు అందించు కార్యక్రమం చేపట్టడం మా దివ్యాంగులకు ఎంతో ప్రయోజనకరం అని అన్నారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి చొరవ చూపినందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం వెంకటాపురం మండలాల ఎంపిడివో లు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్, అలీమ్ కో సంస్థ ప్రతినిధులు, ఎంపీ ఓ శరత్, డిఆర్డీఏ అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది 5 మండలాల నుండి వచ్చిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రుణమాఫీ అమలు కాకపోవడంపై భగ్గుమన్న బీఆర్ఎస్ పార్టీ నల్లబెల్లి మండల శాఖ..

**- నల్లబెల్లి మండల కేంద్రంలో భారీ ధర్నా..**




నల్లబెల్లి మండల రిపోర్టర్ ఆగష్టు23(నిజం న్యూస్ )అర్హతలున్న రైతులందరికీ రుణమాఫీ చేయాల్సిందే.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో ఆంక్షలు పెడుతూ పూర్తి స్థాయిలో అమలు కాకపోవడంపై,లితెలంగాణ తల్లి విగ్రహం పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపుమేరకు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ తల్లి విగ్రహం పట్ల అవమానకరంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరుపై తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రైతులకు రుణమాఫీ కాకపోవడం పై నల్లబెల్లీ మండల కేంద్రంలో భారీ ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా బానోత్ సారంగపాణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం రైతులకు రుణమాఫీ అని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆంక్షలు పెడుతూ రాష్ట్రంలో సగం మందికి కూడా అమలు చేయకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ పార్టీ తరుపున ఇది ఆరంభం మాత్రమేనని హెచ్చరించారు. ముఖ్యమంత్రి మాట, మంత్రుల మాట పూటకో మాట లెక్క ఉందని అన్నారు. ఆగస్టు నెల పూర్తవుతున్న రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా ఇవ్వకపోవడం ఆగ్రహం వ్యక్తం చేశారు.మండలంలో రైతులుకు రుణమాఫీకి అర్హులుగా ఉంటే దీనిలో సగం మందికి కూడా రుణమాఫీ అమలు కాకపోవడం శోచనీయమని అన్నారు. రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తిస్థాయిలో లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరపున రైతులకు అండగా నిలబడి ధర్నా నిరసన.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎం పి పి కక్కెర్ల శ్రీను, సొసైటీ చైర్మన్ శెట్టి పల్లి మురళి ముఖ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ట్రైకార్ పథకాల సెక్టోరియల్ అధికారుల సమీక్ష...




ఏటూరునాగారం ఆగస్ట్23 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ట్రైకర్ చైర్మన్ డా. బెల్లయ్య నాయక్ ఐటిడిఏ ఏటూరు నాగారం నందు ట్రైకర్ ద్వారా అమలు చేయుచున్న పథకముల తీరుపై ఐటిడిఏ సెక్టోరియల్ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో ట్రైకార్ పథకాలైన ఎం ఎస్ ఎమ్ ఈ, ఎస్ ఎస్, గిరి వికాసం, రూరల్ ట్రాన్స్పోర్టేషన్ మరియు స్కిల్ డెవలప్మెంట్ పథకాల అమలు తీరుపై సంబంధిత అధికారులతో సమక్షసమావేశంనిర్వహించినారు. ట్రై కార్ ర్ చైర్మన్ . డా. బెల్లయ్య నాయక్ ట్రైకార్ ద్వారా అమలకు పథకాలు గిరిజనులకు అందే విధంగా చూడాలని అధికారులను సూచించినారు. అదే విధంగా ఇప్పుడు అమలు అవుతున్న పథకాలు కాకుండా గిరిజనలు ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు వినూత్న రీతిలో పథకాలు అమలు చేయడానికి అధికారులు ప్రణాళికలు తయారు చేయాలని కోరినారు. ఈ యొక్క సమావేశంలో చిత్రా మిశ్రా ఐఏఎస్ ప్రాజెక్ట్ అధికారిని కె. శంకర్రావు జనరల్ మేనేజర్ ట్రైకార్ లక్ష్మీ ప్రసాద్, స్టేట్ మిషన్ మేనేజర్, ట్రై కార్ పోచం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ ప్రతాప్ రెడ్డి, డి ఎం జిసిసి రాజకుమార్, ఎస్ ఓ ఐ టి డి ఎ ఏటూరునాగరం దేశి రామ్, ఏ టి డి ఓ కొండలరావు జేడీఎం ఐటీడీఏ మరియు ఐటీడీఏ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

**- ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలి.**



ఏటూరునాగారం (ములుగు)ఆగస్ట్23 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలని, ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లాలో ఉన్న జాతీయ రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు తగ్గించడానికి అవలంబించాల్సిన విధానాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శభరిష్ తొ కలసి జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా నివారించడం కోసం పోలీసు, రోడ్లు మరియు భవనాలు, ఎక్సైజ్, ఆర్టీవో , ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జాతీయ రహదారి 163 పై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఆ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై సమావేశంలో చర్చించారు. మొదట అధికంగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల వద్ద పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు వెళ్లి తనిఖీ చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. నెల రోజుల్లో మళ్లీ ఒకసారి సమావేశం నిర్వహించి ప్రమాదాలు నివారించడానికి అన్ని శాఖల సమన్వయంతో రహదారుల వారిగా సమీక్ష చేస్తామన్నారు. సాంకేతిక సమస్య వల్ల ఒక ప్రమాదం కూడా జరగవద్దని, అని శాఖలు సమన్వయతో పనిచేసి ప్రాణాలను నిలబెట్టాలని కోరారు.ఎస్పి శభరిష్ మాట్లాడుతూ వేగాన్ని తగ్గించే నివారణ చర్యలు ఏమైనా ఉంటే వాటిని అభివృద్ధి చేయాలని, వేగాన్ని తగ్గించడానికి బారికేట్స్ తో పాటు, డంబుల్ స్ట్రిప్స్ పెట్టాలని, సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని శాఖలు కలిసి ఒక్క ప్రాణం కూడా పోకుంట చూడాలని కోరారు.ఈ సమావేశంలో డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, ఏ ఎస్పి శివం ఉపాద్యాయ, ఆర్డిఓ సత్య పాల్ రెడ్డి, డిఎస్పీ రవీందర్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల, పి ఆర్ ఇంజనీరింగ్ అధికారులు, ఆర్టీసీ అధికారులు, జిల్లా రవాణా శాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ సమాజం అవగాహన సదస్సును జయప్రదం చేయండి




గార్ల, ఆగస్టు 23, నిజం న్యూస్:- విశ్వ సమాజం అవగాహన సదస్సు కరపత్రాన్ని గార్ల మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద శుక్రవారం నాడు విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల, గార్ల మండల మెడికల్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ రాజకుమార్ జాదవ్, విశ్వ సమాజం నాయకులు వజ్రం నాగేశ్వరరావు, గిన్నారపు మురళి తారక రామారావు, మోకాళ్ళ రామచంద్రు తదితరులు ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ రాజకుమార్ జాదవ్ మాట్లాడుతూ భూమి, గాలి, నీరు, అగ్ని, ఆకాశాలను విశ్వ సమాజం గుర్తించి జీవ కారకాలుగా నామకరణం చేయడం అభినందనీయమన్నారు.ఈనెల 25న గార్ల మండల కేంద్రంలోని వర్తక సంఘ భవనంలో నిర్వహించ బోయే విశ్వ సమాజం అవగాహన సదస్సును ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వ సమాజం నాయకులు మాచర్ల సుందర్, ఎట్టి రామ్ దొర, కాముని శ్రీనివాస్, సూత్రపు రాజు, అంకెపాక కిరణ్, యాకూబ్ పాషా, పిల్లలమర్రి వీరస్వామి, డాక్టర్ శ్రీనివాస్, పిరాల కట్టయ్య, దూదిపాల ఉమేష్, బాపనపల్లి సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



వేములవాడ, ఆగస్ట్ 23, (నిజం చెపుతాం) వేములవాడ అర్బన్ మండలం చిర్లవంచ గ్రామంలో ముదిరాజ్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా, అమ్మవారిని దర్శించుకొని ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురా ఆరోగ్యాలతో ఉండాలని అమ్మవారి వేడుకున్నారు.

## చురుకుగా కొనసాగుతున్న ఆర్యవైశ్య సంఘ భవన నిర్మాణ పనులు



వేములవాడ, ఆగస్టు 23, (నిజం చెపుతాం) వేములవాడ పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణం చాలా వేగవంతంగా పనులు జరుగుతున్నాయని పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు రేణుకింది అశోక్, భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు కట్కూరి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం రోజున భవన నిర్మాణానికి స్లాబు పోయడం జరుగుతుందని, భవన నిర్మాణానికి ఆర్యవైశ్య దాతల సహకారంతో పనులు చురుకుగా కొనసాగు తున్నాయని తెలియజేశారు. ఇలాగే పట్టణంలోని ఆర్యవైశ్యులు అందరూ కలిసి సంఘ భవనానికి సహకరించినట్లయితే భవన నిర్మాణం త్వరగా ఏర్పడుతుందని తెలిపారు. భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల క్రితం నుండి భవన నిర్మాణం చేపట్టాలని అనుకున్నాం అది కాస్త ఇప్పుడు నెరవేరిందని తెలియజేశారు. పట్టణంలోని 9 అభ్యుదయ సంఘాలను ఏర్పాటు చేయడం వల్ల పట్టణానికి ఎంతో మేలు అవుతుందని తెలిపారు. శుక్రవారం రోజున భవన నిర్మాణానికి మరి కొంత మంది దాతలు ముందుకు వచ్చారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో %వ% మాజీ జిల్లా అధ్యక్షుడు చీకోటి శ్రీహరి, గంప మారుతి, కొత్త అనిల్, సామరమణ, మోటూరి శ్రీనివాస్, నరాల శ్రీనివాస్, తనుగుల కిషన్, బచ్చు వెంకన్న, నాగారం శ్రీనివాస్, దైత సతీష్, రాచకొండ ప్రసాద్, చికోటి ముక్తేశ్వర్, కటకం శ్రీనివాస్, మోటూరి మధు, తాటికొండ పవన్, సిద్ధంశెట్టి వేణు, కొమ్ము నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా ప్రధాన రహదారిపై గుంతలను పూడ్చిన బీటెక్ విద్యార్థి



భద్రాచలం ఆగస్టు 23 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలోని పలు ప్రధాన రహదారుల్లో అక్కడక్కడ పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. కూనవరం రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుటఏర్పడినపెద్ద గుంత వల్ల వాహనాలు గుంతలో పడి కింద పడిపోతున్నారు. అనేక ప్రమాదాలు జరుగుతున్నాయిచాలా రోజులుగా గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నప్పటికి సంబంధిత ప్రభుత్వ అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదుదీంతో భద్రాచ లంలోనిశాంతినగర్ కాలనీకి చెందిన బీటెక్ విద్యార్థి కృష్ణ స్వయంగా తానే ప్రధాన రహదారిపై గుంతలకు మరమ్మతులు చేయాలని నిర్ణయించుకున్నాడు.కూనవరం రోడ్డు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న పెద్ద గుంతను రాళ్లు సిమెంట్ ఇసుక తో పూడ్చి వేశారు. పట్టణంలో కూడా ఎక్కడెక్కడ గుంతలు ఏర్పడ్డాయో అక్కడ స్వచ్ఛందమరమ్మత్తులు చేస్తా మని కృష్ణ తెలిపారు.ఈ గుంతల వల్ల చాలామంది వాహనాలపై నుంచి పడటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నా యని యని అందువల్లనే గుంతలను పూడ్చాలని నిర్ణయించుకున్నాన ని కృష్ణ తెలిపారు.

## పోదెం వీరయ్య సత్కరించిన మైనారిటీ సెల్ సభ్యులు



భద్రాచలం ఆగస్టు 23 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య బ్రిడ్జి సెంటర్ నుండి బైక్ ర్యాలీతో ఘనస్వాగతం పలికిన భద్రాచలం పట్టణం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ సభ్యులు తదుపరి కార్పొరేషన్ చైర్మన్ గా పర్యవే బాధ్యతలు స్వీకరించి భద్రాచలం మొదటిసారిగా విచ్చేసిన శుభ సందర్భంలో జిల్లా అధ్యక్షులు మహిమద్ ఖాన్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ సభ్యులందరూ శాలువాతో సత్కరించడం జరిగింది కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె అలీమ్. గౌరవాధ్యక్షులు ఎస్.కె ఉస్మాన్. ప్రధాన కార్యదర్శి ఎస్.కె కాసిం పాషా.సహాయ కార్యదర్శి ఎస్ కే సైరుద్దీన్.యాకుబ్ పాషా సాల్మన్. హుస్సేన్ .ఆసిఫ్ ఆరిఫ్. మున్నా. నియోజకవర్గ అధ్యక్షులు ఆరిఫ్ . యం డి.బాబాజీ మరియు మిగతా సభ్యులు పాల్గొన్నారు.

## త్రివేణి విద్యా సంస్థపై చర్యలేవి...

**- విద్యాశాఖ అధికారులు స్కూల్ పై ప్రేమ చూపిస్తున్నారా.**
**- స్కూల్ కి ఆటస్థలం లేకున్నా స్కూలు పర్మిషన్ ఎలా ఇచ్చారో ఎంఈఓ డిఈఓ లు సమాధానం చెప్పాలి.**
**- త్రివేణి స్కూల్ ఫీజులని తగ్గించాలి.**
**- చట్టా విరుద్ధంగా ఉన్న స్కూల్ని వెంటనే సీజ్ చేయాలి**
**- స్కూల్ ఆర్ .జె .డిస్పందించి చర్యలు తీసుకోవాలి**
**- మునిగేలా శివ ప్రశాంత్ పిడి ఎస్ యు.భద్రాచలం డివిజన్ కార్యదర్శి**



భద్రాచలం ఆగస్టు 23 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలో త్రివేణి విద్యా సంస్థ ఆగస్టు 15వ తేదీ రోజున జాతీయ జెండాని ఫుట్ పాత్ పై ఎగరవేశారు త్రివేణి విద్యా సంస్థకి సంబంధించిన ప్రభుత్వ అనుమతులు లేనప్పటికీ విద్యాసంస్థని నడుపుతున్నారు. ఈ సందర్భంగా మునిగేలా శివ ప్రశాంత్ మాట్లాడుతూ.ఇప్పటివరకు త్రివేణి విద్యా సంస్థపై చర్యలు తీసుకోకుండా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన అన్నారు. త్రివేణి విద్యా సంస్థకి ఏజెన్సీ చట్టాలని పక్కదారి పట్టించి స్కూల్ పర్మిషన్స్ తీసుకోకుండా ఆర్థిక బలంతో రాజకీయ బలంతో అధికారులను మేనేజ్ చేస్తూ స్కూల్ నడుపుతున్నారని ఆయన ఆరోపణ చేసినారు. విద్యాశాఖ అధికారులు ఆ స్కూల్ పై ఎందుకు అంత ప్రేమ చూపిస్తున్నారని గల కారణాలు ఏంటోప్రజానీకానికి.తెలియజేయాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఈఓ డిఈఓ లు ప్రవేట్ విద్యాసంస్థలు ఇస్తున్న ఆర్థిక సంబంధాలు పెట్టుకుని ఏజెన్సీ చట్టాలను ప్రజల్ని మోసం చేస్తూ కాలయాపన చేస్తున్నారు అందుకోసమని త్రివేణి విద్యా సంస్థపై చర్యలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు. త్రివేణి విద్యా సంస్థకి ఆట స్థలం లేకుండా పర్మిషన్ ఎలా ఇచ్చారో విద్యాశాఖ అధికారులకే తెలియాలని విద్యాశాఖ అధికారులు వాళ్ళ మాటలు విననప్పుడు మాత్రమే రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ గుర్తొస్తాయని. అవి లేనప్పుడు ఆర్థిక సంబంధాలు పెట్టుకొని అవన్నీ వదిలేసి.అధికారులు సారంగా స్కూల్ కి పర్మిషన్ ఇస్తారని ఆయన అన్నారు. ఏజెన్సీ లో విద్య హక్కు చట్టాన్ని అమలు చేయకుండా విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేల రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారు. బుక్స్ పేరుతో యూనిఫామ్ పేరుతో పార్టీల పేరుతో అనేక ఫీజులను కూడా వసూలు చేస్తున్నారు ఈ విషయం ఎంఈఓ డిఈఓ లకు తెలిసిన ఏమాత్రం పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ చట్టాల్ని ఉల్లంఘిస్తున్న త్రివేణి విద్యా సంస్థపై చర్యలు తీసుకోవాలని జాతీయ జెండాని ఫుట్పాత్ పై ఎగరవేసినందుకు స్కూలు సీజ్ చేయాలని ఆయన అన్నారు. లేనియెడల విద్యార్థిని ఐక్యం చేసి ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారుఈ కార్యక్రమంలో సంజు,మోషన్, మల్లయ్య ,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యం లో ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలి




బోనకల్, ఆగస్టు23. నిజం చెపుతాం.మండల పరిధిలో నారాయణపురం, తూటికుంట్ల, చొప్పకట్లపాలెం, ఆలపాడు గోవిందాపురం గ్రామాల్లో హెల్త్ క్యాంప్ నిర్వహించటం జరిగింది. జ్వరాలు ఉన్న కారణంగా ఈ హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేసి ప్రజలకు మందులు ఇచ్చి అవసరమైన వారికి పరీక్షలు. తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించటం జరిగింది. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యం లో ప్రజలు కూడ ఇంటి చుట్టూరా పరిసరాల పరిశుభ్రత పాటించి వారి ఇళ్లల్లో ఎక్కడా నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తగా ఉంచుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. ఇళ్లలో పాత టైర్ లు, పూల కుండీలు, కూలర్ లు, ఫ్రిజ్ వెనుక కంటైనర్ వీటిలో నిల్వ ఉండే నీటి లో దోమలు ఎక్కువ పెరుగుతాయి కావున నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి అని చెప్పటం జరిగింది. వారంలో రెండుసార్లు అనగా మంగళవారం. శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు జరుగుతాయి కావున సిబ్బంది కి అందరూ సహకరించాలని కొరటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ డాక్టర్, డాక్టర్ కావ్య, ఎం ఎల్ హెచ్ పి ప్రియంక. ఎంఎల్ హెచ్ పి సింధు. ఏఎన్ఎంలు ఆశాలు , పాల్గొన్నారు

## సివిక్స్ అధ్యాపకున్ని నియమించాలి...

**- మధ్యాహ్న భోజనం హామీ అమలు చేయాలి.పి.డి.ఎస్.యు**




భద్రాచలం ఆగస్టు 23 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సివిక్స్ సబ్జెక్టుఅధ్యాపకుని.నియమించాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు ఇచ్చిన మధ్యాహ్న భోజనం హామీనిఅమలుచేయాలని నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా.పి.డి.ఎస్ యు.భద్రాద్రి జిల్లా కోశాధికారి జె గణేష్ మాట్లాడుతూఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల తో పాటు జిల్లాలోని పలు జూనియర్ కళాశాలలో హిస్టరీ,సివిక్స్.సబ్జెక్టు కలిపి ఒకరే అధ్యాపకుని ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వం నియమిస్తు వస్తుంది.హిస్టరీ సబ్జెక్ట్ బోధించే అధ్యాపకుడే సివిక్స్ సబ్జెక్టు ని బోధించడం జరుగుతుంది.ఒక అధ్యాపకుడే రెండు సబ్జెక్టులు బోధించడం వలన అధ్యాపకులకు భారంగా.విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉందని తక్షణమే సివిక్స్ సబ్జెక్టుకు అధ్యాపకుని నియమించాలని ఈ సమస్యపై గతంలో ఇంటర్.బోర్డుఅధికారులకు, మాజీ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి విన్నవించడం జరిగిందని అదేవిధంగా స్థానిక మాజీ ఎం.ఎల్.ఎ హరిప్రియ కూడా తెలుపగా తాత్కాలిక పరిష్కారం చూపారే తప్ప సమస్యకు పూర్తి పరిష్కారం చూపలేదని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలని దీని ద్వారా ఉపాధి అవకాశం పెరిగే అవకాశం కూడా ఉందని, అదేవిధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారని ఆ హామీని నిలబెట్టుకోని తక్షణమే అమలు వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో నాయకులునాగరాజుసాయికుమార్.సంతోష్.కీర్తి.కుమార్.ప్రవళిక. తదితరులు పాల్గొన్నారు.

## నిండు ప్రాణాన్ని బలి తీసుకొని,తప్పును కప్పిపుచ్చుకోవడానికి మాయమాటలు చెబుతున్న మావోయిస్టు పార్టీ నాయకులు




భద్రాచలం ఆగస్టు 23 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమాయకురాలైన బండి రాధానీల్సో నుఅతికిరాతకంగా చంపిచర్ల మండలం చెన్నాపురం గ్రామ శివారులో మృతదేహాన్ని రోడ్డుపై పడవేసిన మావోయిస్టు పార్టీ నాయకులు వారి తప్పును కప్పిపుచ్చుకోవడానికి మాయమాటలు చెబుతూ పత్రికా ప్రకటనలు చేయడం వారి క్రూరత్వానికి నిదర్శనంగా కనబడుతుంది.ఉన్నత చదువులు చదువుకొని సమాజంలో ఒక విలువైనజీవితాన్ని.గడపాలనుకున్న రాధాను బలవంతంగా మావోయిస్టు పార్టీలోకి చేర్చుకొని ఆమె భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసి చివరికి జీవితాన్నే లేకుండా చేసిన మావోయిస్టు పార్టీ నాయకులకు మానవత్వమే లేదనేది ఈ విషయం ద్వారాప్రతిఒక్కరికి.అర్థమవుతుందదళితురాలైనరాధా.అనతికాలంలోనే పట్టుదలతో తమ పార్టీలో నాయకత్వం వహించే స్థాయికి చేరిందని పొగుడుతున్నారు కదా అలాంటప్పుడు చంపవలసిన అవసరం ఏమి ఉందిఆమెను అతికిరాతకంగాచంపేసి,తప్పును కప్పిపుచ్చుకోవటానికి పోలీసులు భాధ్యత వహించాలని ప్రకటన విడుదల చేయడం ఎంతవరకు సమంజసం తమ సొంత పార్టీ చేతిలోనే హత్యకు గురైన రాధాను శారీరకంగా,మాన

## ఈ నెల 25న సీనియర్ జిల్లా క్రికెట్ జట్టు ఎంపికలు

భద్రాచలం ఆగస్టు 23 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ఆధ్వర్యంలోసీనియర్ జిల్లా క్రికెట్ జట్టు ఎంపికలు,ఈ నెల 25 తారీఖున భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో జరగనున్నట్లు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు శరాన్ తేజ,ఆనంద్ పాల్(బుజ్జి) తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు తమ వెంట జనన ధ్రువీకరణ పత్రం మరియు ఆధార్ కార్డ్ తీసుకొని రాగలరని తెలిపారు. ఎంపికలో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఎంపిక చేసి 27 నుంచి వరంగల్ జరుగు ఈస్ట్ జోనల్ టోర్నీ జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ మ్యాచ్ లు లీగ్ పద్ధతిలో జరుగుతాయి.క్రీడాకారులు ఉదయం 9 గం లకు గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గ్రౌండ్,భద్రాచలం నందు రిపోర్ట్ చేయాలి అని శరాన్ తేజ,ఆనంద్ పాల్(బుజ్జి) తెలియచేసారు.సంప్రదించవలసిన నంబర్స్.9652627452, 9866451123.

## ఉపాధ్యాయుల వినతులపై ప్రాతినిధ్యం టి పి టి ఎఫ్



భద్రాచలం ఆగస్టు 23 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం:ఇటీవల జరిగిన గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలలో నష్టపోయిన వివిధ కేటగిరీల ఉపాధ్యాయుల వినతులపై సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సానుకూలంగా స్పందించినట్లు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బుటారి రాజు, జిల్లా కార్యదర్శి బానోత్ బాలు, ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి లు తెలిపారు.అనంతరం ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు మాట్లాడుతూపరస్పర బదిలీలను చేస్తామని ప్రాజెక్టు అధికారి హామీ ఇచ్చినట్లు,వెబ్ ఆప్షన్ లు చేయబడకుండానే బాలికల పాఠశాలలు కేటాయించబడిన లెఫ్ట్ ఓవర్ 50 సంవత్సరముల లోపు పురుష తెలుగు హిందీ గ్రేడ్ 2 ఉపాధ్యాయులకు విద్యార్థుల సంఖ్యను బట్టి సీనియారిటీని బట్టి ఖాళీలు గల పాఠశాలలను కేటాయించుటకు సమ్మతించినారని, ఆప్షన్ల ప్రకారం పాఠశాలలు కేటాయించబడని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల వెబ్ ఆప్షన్ లను పరిశీలించి తగు న్యాయం చేస్తామని,బాలికల పాఠశాలలలో పనిచేస్తూ 50 సంవత్సరాల లోపు వయస్సు గల పాఠశాల సహాయకులకు జరిగిన నష్టానికి తగు న్యాయం చేస్తామని ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## పురుషోత్తపట్నం మరియు గుండాల గ్రామపంచాయతీలోని గ్రామసభల్లో పాల్గొన్న గుండాల ఎంపిటిసి




భద్రాచలం ఆగస్ట్ 23 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎటపాక మండలం గుండాల గ్రామ సచివాలయ పరిధిలోని గుండాల కాలనీ మరియు పురుషోత్తపట్నంలో శుక్రవారం జరిగిన గ్రామసభల్లో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ సభను ఉద్దేశించిఆయనమాట్లాడుతూ,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వందరోజుల వేతన ఉపాధి, మరియు పనిచేసిన 15 రోజుల్లోపు వేతనాలు చెల్లింపు,స్త్రీ పురుషులకు సమాన వేతనం, పని కోరిన 15 రోజుల్లో పని పొందే హక్కు, పని కోరిన 15 రోజుల్లోపు పని కల్పించినట్లయితే, పని కోరిన తేదీ నుంచి నిరుద్యోగ భృతి పొందే హక్కు,చేసిన పని కొలతలుఆధారంగావేతనాలు.చెల్లింపు,పనిచేసేప్రదేశంలోకూలీలకు.గాయాలైనట్లయితే, చికిత్స ఖర్చు ప్రభుత్వం నుంచి రాబట్టుకునే హక్కు ఉంటుందనితెలిపారు.అంతేకాకుండా సీసీ రోడ్లు,సిసి డ్రైన్లు,ఇవి మాత్రమే కాకుండా వ్యవసాయ అనుబంధ పనులు,నీటి సంరక్షణ పనులు,మౌలిక సదుపాయాల కల్పనా పనులు,వ్యక్తిగత లబ్ధినిచ్చే పనులు,వీటన్నింటి మీద కూడా గ్రామ సభలో మాట్లాడటం జరిగింది. ప్రజల నుంచి వచ్చినటువంటి వినతులన్నీటిని.కూడా,స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుండాల సర్పంచ్ గుండి సీతాలక్ష్మి,ఉప సర్పంచ్ తోట శశికుమార్ రావి మాధవరావు, చేకూరి వెంకట రమేష్.పంచాయతీ సెక్రటరీలు వెంకటేశ్వరరావు,నాగేశ్వరరావు,మరియుసచివాలయసిబ్బంది.ఎన్ఆర్ఈజీఎస్.పద్మ,మరియు స్థానిక వార్డు మెంబర్లు,రాజకీయ.నాయకులు,మరియు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## వశిష్ట రెసిడెన్సినీ ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య





భద్రాచలం ఆగస్టు 23 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:శుక్రవారంపట్టణంలోని తహసిల్దార్ కార్యాలయానికి సమీపంలో నూతనంగా నిర్మించబడ్డ వశిష్ట రెసిడెన్సి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదె%శీ% వీరయ్య హాజరైనారు.ఈ సందర్భంగా రెసిడెన్సీలో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించబడ్డ పలు విభాగాలను రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా భద్రాచల రామాలయ పరిసర ప్రాంతంలో రామ భక్తులకు అందుబాటులో సకల సౌకర్యాలతో వశిష్ట రెసిడెన్సీని నిర్మించిన నిర్వాహకుడు నాళ్ళ సాయి చందుని ప్రత్యేకంగాఅభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ రామకృష్ణ,పట్టణ సీఐ సంజీవరావు, ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ మరియు పట్టణ ప్రముఖులు చారుగుల్ల శ్రీనివాస్, కంభంపాటి సురేష్,మండల కాంగ్రెస్ అధ్య క్షులు పరిమి శ్రీనివాస్,అడబాల వెంకటేశ్వరరావు, యశోద నగేష్,తమ్మళ్లవెంకటేశ్వరరావు,సుబ్బారావు,వరుణ్,చిన్న యేసు తోపాటు పలువురు వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## వదు వరులను ఆశీర్వదించిన రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్



మాడ్గుల ఆగస్టు 23 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని వాల్యా తాండాకు చెందిన రామావత్ బిక్కు విజయ దంపతుల చిన్న కుమారుడైన మాడ్గుల మండల యువజన కాంగ్రెస్ నాయకుడు రాజేష్ వివాహ వేడుకలు మైసిగండిలోని ఓ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరగగా ఈ వివాహ కార్యక్రమానికి రేవంత్ మిత్ర మండలలి అధ్యక్షుడు జింకల భాస్కర్ పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వదించి దంపతులు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని దీవించారు.

## గుడుంబా రహిత మండలాలుగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయం




**- ఆమనగల్ ఎక్సైజ్ సీఐ బద్యా నాద్ చౌహాన్..**

మాడ్గుల ఆగస్టు 23,(నిజం చెపుతాం): ఆమనగల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాడ్గుల,కడ్తాల్, తలకొండపల్లి మండలాలలోని గ్రామాలలో గుడుంబా తయారుచేసినా,అమ్మినా కఠిన చర్యలు ఉంటాయని ఎక్సైజ్ సీఐ బద్యానాద్ చౌహాన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం నిజం న్యూస్ తో మాట్లాడుతు ప్రభుత్వ ఆదేశానుసారం దేశంలోని తెలంగాణ రాష్ట్రాన్ని గుడంబారహిత రాష్ట్రంగా మార్చాలని ప్రభుత్వ ఆదేశానుసారం అందులో భాగంగా మాడ్గుల,అమన గల్,తలకొండపల్లి,కడ్తాల్ మండలాలను గుడుంబా రహిత మండలాలుగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని ఆయన అన్నారు. గుడుంబాతో పాటు నల్ల బెల్లం, పటికి,విప్పపువ్వు,పొగాకు మత్తు పదార్థాలు తయారుచేసిన, అమ్మినా,ఫంక్షన్ హాలలో అనుమతులు లేకుండా మద్యం పార్టీలు ఏర్పాటు చేసిన నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## కాంగ్రెస్ కార్యకర్త గోవిందు దశదినకర్మలో పలువురు నాయకులు



మాడ్గుల ఆగస్టు 23 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గాదె గోవిందు ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడి మృతి చెందాడు. ఆయన దశదినకర్మ శుక్రవారం సుద్ధపల్లి గ్రామంలో ఆయన స్వగృహంలో జరగగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి గ్యార నరసింహ, దేవరకొండ శ్రీనివాస్, దేవరకొండ వెంకటేశ్వర్లు, యాచారం జంగయ్య గౌడ్, మోత్కూరు చంద్రయ్య, ఎం ఆనంద్, ఏ యాదగిరి,ఎం తిరుపతయ్య, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు స్థలాలు చూపాలి




**- బీసీ, ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పల్నాటి నరేష్.**

మహేశ్వరం, ఆగస్టు 23 నిజం, న్యూస్ ప్రతినిధి:గతంలో పట్టాలు అందజేసిన పేదలకు ఇండ్ల స్థలాలను చూపించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పల్నాటి నరేష్ అన్నారు. శుక్రవారం నాగారం గ్రామంలోని సర్వే నెంబర్ 166 లో పేదలకు పట్టాలు ఇచ్చి ఇంతవరకు స్థలాలు చూపించలేదని కోరుతూ డిప్యూటీ తాసిల్దార్ నవతాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2007 వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారు కానీ ఇంతవరకు వారికి స్థలాలు చూపించడం లేదని ఆయన అన్నారు. ఇటీవల కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఆ భూమి మాకు సంబంధించినది అని కబ్జా చేసి బోర్డులు పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అధికారులు స్పందించి వెంటనే ఆ భూములను స్వాధీనం చేసుకోవాలని, అవి పేదలకు అందేటట్లు కృషి చేయాలని ఆయన అన్నారు. లేని పక్షంలో పేదలతో కలిసి న్యాయం జరిగే వరకు న్యాయ పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.

## సచివాలయంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించాలి

**- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ కో-ఆర్డినేటర్ టి. పద్మారావు.**

**- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్**





మహేశ్వరం, ఆగస్టు 23 నిజం, న్యూస్ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఎదుట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ కో–ఆర్డినేటర్ టి. పద్మారావు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాడా రం వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం సచివాలయానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంగా నామకరణం చేశారని వారు గుర్తు చేశారు. ఆ పేరు ఇతర రాష్ట్రాలలో పాకిపోయిందని వారు అన్నారు. గత ప్రభుత్వంలో అంబేద్కర్ పేరు నామకరణం చేయడాన్ని సభ్య సమాజం హర్షించారని వారు అన్నారు. ఏ ప్రభుత్వంలో గాని మరి ఏ ఇతర సంస్థలలో అనుసరిస్తున్న సాంప్రదాయ ప్రకారం ఏదైనా నాయకుని పేరు మీద ఏర్పాటు చేసిన సంస్థ, ప్రాంగణం, భవనం, విద్యాసంస్థలకు ఆ నాయకుని విగ్రహం ఏర్పాటు చేయడం తప్పనిసరిగా పాటించే విధానం ఆనవాయితీగా వస్తుందని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి విగ్రహం పెట్టకపోవడం వెనుక ప్రభుత్వము లోపం ఉందని దళిత బహుజన సమాజం అనుమానం వ్యక్తపరుస్తున్నారని వారు పేర్కొన్నారు. చట్ట ప్రకారం అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేది పోయి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టాలని అదేవిధంగా ప్రతిపక్ష టీఆర్ఎస్ పార్టీ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని ప్రయత్నాలు చేస్తూ ఉండడాన్ని సభ్య సమాజం ముక్కున వేలేసుకుంటుందని వారు అన్నారు. సచివాలయం పరిసర ప్రాంతాలలో రాజీవ్ గాంధీ విగ్రహం గానీ తెలంగాణ తల్లి విగ్రహం గానీ పెట్టడాని మేము వ్యతిరేకం కాదని కానీ చట్ట ప్రకారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని వారు అన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టే విషయంలో గతంలో జరిగిన లోపాన్ని సరిదిద్ది ప్రజల మనోభావాలను గౌరవించవలసిందిగా తెలంగాణ ప్రభుత్వానికి వారు సూచిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాలతో మాట్లాడి ఒక నిర్ణయానికి వస్తారని మేము ఆశిస్తున్నామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బేగరీ రాజు, కోశాధికారి ప్రమోద్ కుమార్, జాయింట్ సెక్రెటరీ దాసరి ప్రభు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కార్క నాగరాజు, పంజాగుట్ట అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పుణ్య భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**- ఒకసారైనా అన్నయ్యను కలుస్తానీ బలమైన కోరిక : రవికుమార్**






పటాన్ చెరు ఆగస్టు 23(నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామ ఇందిరమ్మ కాలనీలో తెలంగాణ మస్కులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ (టియండిఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్ పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని రామాలయం ఆవరణలో తన తోటి దివ్యంగా మిత్రులతో కలిసి రెండు పూల మొక్కలు నాటడం జరిగింది. మరియు రవికుమార్ ఇంటివద్ద ఆటపాటలతో ఎంతో ఉత్సాహంగా కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. మడపతి రవికుమార్ మాట్లాడుతూ నేను చిరంజీవి అభిమాని అయినప్పటికీ పైకి చెప్పుకోవడానికి ఇబ్బంది పడ్డాను ఎందుకంటే అన్నయ్య చిరంజీవి సినిమా రిలీజ్ అయిన ప్రతి సినిమా థియేటర్లకి వెళ్లి చూడలేని పరిస్థితి నాకుంది అని అనుకున్నాను. కానీ రోజురోజుకు అభిమానం పెరిగిపోవడంతో అన్నయ్య చిరంజీవి పాటలు వింటూ కదలలేని పరిస్థితుల్లో ఉన్న కాలు చేతులు ఆడిస్తూ సోషల్ మీడియాలో వీడియోలు పెడుతూ, జీవితమే ఒక ఆట సాహసమే పూబాట నాలో ఊపిరి ఉన్నన్నాళ్ళు ఉండవు మీకు కన్నీళ్లు .... అనే పాటను నిజజీవితంగా ఫీల్ అవుతాను రక్తం ఇవ్వలేని పరిస్థితులను నేను అన్నయ్యను స్ఫూర్తిగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాను. జీవితం ముగించే లోపు ఒకసారైనా చిరంజీవి అన్నయ్యను కలుస్తానీ బలమైన కోరిక ఉందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కంచిగారి మహేష్, సాయికుమార్, శ్రీనివాస్, మణి,వెంకొబా, అన్వర్, బాపూ వెంకన్న, బుజ్జిమహేష్, అనిల్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం నుండి గెలిచి చేవెళ్ల రైతుల కోసం పోరాటమా..

**- నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.**



మహేశ్వరం, ఆగస్టు 23 నిజం, న్యూస్ ప్రతినిధి:మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నుండి గెలుపొంది చేవెళ్ల రైతుల కోసం ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సబితా ఇంద్రా రెడ్డికి అధికార దాహం తప్ప మహేశ్వరం రైతులపై ప్రేమ లేదని ఆయన ఎద్దేవా చేశారు. రైతు రుణాలను మాఫీ చేయాలని టీఆర్ఎస్ నేతలు, ప్రజా ప్రతినిధులు ఎవరు అసెంబ్లీ సెగ్మెంట్లలో వారు ధర్నాలలో కూర్చుంటే సబితా ఇంద్రారెడ్డి చేవెళ్లలో ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. మహేశ్వరం నుండి చేవెళ్లకు మారుతుందా అనే అనుమానం కలుగుతుందని ఆయన అన్నారు. ఇక్కడి ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన వారిని కాకుండా పక్క నియోజకవర్గం చేవెళ్లలో పాల్గొనడం ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మహేశ్వరం నియోజకవర్గంలో కేఎల్ఆర్ ను చూసి భవిష్యత్తు ప్రశ్నార్థకమని భావించిందని ఆయన తెలిపారు. ఈ మధ్యనే సీఎం రేవంత్ రెడ్డి ముచ్చెర్ల సభలో ఫోర్త్ సిటీ ఇన్చార్జిగా కేఎల్ఆర్ ను ప్రకటించడంతో ఆమె జీర్ణించుకోలేకపోతుందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో కాకుండా ఇతర నియోజకవర్గంలో ధర్నా చేయడం వెనుక మతలబు ఏముంటుందని ఆయన తెలిపారు.

## ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలి



హుజూర్నగర్ ఆగస్టు 23 (నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నాగారపు పాండు,తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డిలు డిమాండ్ చేశారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,అధికారులకు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఈ నెల 15న రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈవిషయంలో రేషన్ కార్డు నిబంధన లక్షలకు పైన ఉంటే మాఫీ కాదని,పేర్లు తప్పులు ఉన్నాయని రకరకాల కారణాలతో వేలాది మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ కాక,కొత్త రుణాలు ఇవ్వక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వ్యవసాయ సీజన్ మొదలైన రైతుబంధు విడుదల చేయలేదని రైతులు తమ వద్ద వాపోతున్నారన్నారు. ప్రభుత్వం రైతుల బాధలను గుర్తించి రుణము తీసుకున్న రైతు ఎవరైనా ఏ పేరు మీద రుణం తీసుకున్నారో ఆపేరు మీదే ఎటువంటి షరతులు లేకుండా రుణాలు మాకు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కవులు రైతుల రాష్ట్ర కమిటీ సభ్యులు దుర్గి బ్రహ్మం, ప్రజాసంఘాల నాయకులు వట్టెపు సైదులు,భూక్య పాండు నాయక్, మాలోత్ బాలునాయక్, రేపాకుల మురళి,పాశం వెంకటనారాయణ, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి,చిన్నం వీరమల్లు,రేపాకుల వెంకన్న,గణపవరపు శ్రీనివాస్,గుండు సైదులు,మాధవరావు,పంగా వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఓఆర్ 2024 ముసాయిదా పై నిర్వహించే అవగాహన సదస్సులో పాల్గొనండి

**- మాడ్గుల డిప్యూటీ తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి..**



మాడ్గుల ఆగస్టు 23 (నిజం చెపుతాం): ఆర్ఓఆర్ 2024 అమలుకు గాను రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల వారిగా ప్రజల నుండి అభ్యంతరాలు,సూచనలు తీసుకోవడం కోసం జిల్లా కలెక్టరేట్లలో అవగాహన సదస్సు నిర్వహించడంలో భాగంగా రంగారెడ్డి జిల్లాకు సంబంధించి శనివారం కొంగర కలానులోని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మధ్యాహ్నం2 గంటలకు అవగాహన సదస్సు జరుగుతుందని డిప్యూటీ తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతు తెలిపారు. మాడ్గుల మండలం నుండి అధిక సంఖ్యలో రాజకీయాలకతీతంగా అన్ని పార్టీలకు చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,రెవిన్యూ చట్టంపై అవగాహన ఉన్న నాయకులు,విద్యావంతులు, మేధావులు,వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సంఘాల నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు.

## శ్రీనివాస్ గౌడ్ ను ఘనంగా సత్కరించిన కల్వకోల్ గ్రామ నాయకులు



మహేశ్వరం, ఆగస్టు 23 నిజం, న్యూస్ ప్రతినిధి: బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా నియమితులైన శ్రీనివాస్ గౌడ్ ను శుక్రవారం ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా కల్వకోల్ గ్రామ యువ నాయకులు మాట్లాడుతూ.. శ్రీనివాస్ గౌడ్ మున్ముందు మరెన్నో ఉన్నత శిఖరాలను అందుకోవాలని, కల్వకోల్ గ్రామం తో పాటు మండలానికి ఎన్నో సేవా కార్యక్రమాలను అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కల్వకోల్ గ్రామ శాఖ అధ్యక్షుడు గూడెం నర్సింగ్ రావు, బొజ్జం మహిపాల్ యాదవ్, పులిమామిడి చంద్రశేఖర్ గౌడ్, శివచారి, ఎర్ర బన్నీ, రమేష్, రాజేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



మాడ్గుల ఆగష్టు23 ( నిజం చెపుతాం) : మండల పరిధిలోని పలుగుతండా గ్రామ పంచాయతీ కి చెందిన జాటావత్ మధు రోడు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆర్కపల్లి గ్రామ పిఏసిఎస్ డైరెక్టర్ కళ్ళు రాజవర్ధన్ రెడ్డి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కు తెలియజేడం తెలియజేయడంతో వారు స్పందించి ఉప్పల ట్రస్ట్ ద్వారా 3000/ రూపాయలు పిఏసిఎస్ డైరెక్టర్ రాజవర్ధన్ రెడ్డి 3000వేలు మొత్తం 6000వేల రూపాయలను బిఆర్ఎస్ నాయకులు జటవత్ శర్మ, లాలు,మోతియా, హరి ద్వారా మృతుని తండ్రి లక్ష్మన్ కు అందజేశారు.

## హనుమాన్ దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం



గండిపేట్, ఆగస్టు 23 (నిజం చెపుతాం): శ్రీ సరస్వతీ శిశు మందిర్ లంగర్ హౌస్ ఆధ్వర్యంలో లంగర్ హౌస్ శ్రీ హనుమాన్ దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమారాణి, హైదరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, పూర్ణచంద్రరావు, అరవింద్, నాగేంద్ర ప్రకాశ్ రెడ్డి, దేవాలయ పండితులు హరి శర్మ, ప్రధాన ఆచార్యులు జయశ్రీ తదితర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి




సూర్యాపేట ఆగస్టు 23 నిజం చెపుతా%శీ% న్యూస్ విద్యారంగ సమ స్యలు పరిష్కరించాలని కోరుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 100 ఫీట్ల రోడ్డు నుండి గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ మాట్లాడు తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇప్పటికీ విద్యాశాఖకు మంత్రిని కూడా కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. అదే విధంగా పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు దీయింబర్స్మెంట్ సుమారు రూ.8300 కోట్లు బకాయిలు గా ఉన్నాయని ఆరోపించారు.